


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 31 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 315 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నేటితో ముగియనున్న రాయితీ
## పెండింగ్ చలాన్ల గడువు



2లో..

# బీఆర్ఎస్, బీజేపీవి కుమ్మక్కు పాలిటిక్స్

**మోదీని మళ్లీ ప్రధానిని చేయడమే మీ చీకటి ఒప్పందమా?: రేవంత్ ధ్వజం**

**కేంద్రంలో కాంగ్రెస్ గెలిస్తేనే విభజన చట్టంలోని హామీలన్నీ అమలవుతాయి**

**అందుకు రాష్ట్రంలో 17 సీట్లూ నెగ్గాలి.. ప్రదేశ్ ఎన్నికల కమిటీ భేటీలో సీఎం**

**సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించేవారి నుంచి దరఖాస్తులకు ఆహ్వానం**

**ఫిబ్రవరి 3వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ స్వీకరించనున్నట్టు వెల్లడి**

**హైదరాబాద్, జనవరి 30 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చచ్చిందని, ఆ పార్టీని తెలంగాణ ప్రజలు బొంద పెట్టేశారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటేస్తే మూసీలో వేసినట్లేనన్నారు. కేటీఆర్, హరీశ్ తమ ఉనికి కోసం, మనుగడ కోసమే కాంగ్రెస్ పార్టీపై దాడి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాల్సింది దేశానికి ప్రమాదకరంగా మారిన బీజేపీ ప్రభుత్వాన్ని, ప్రధాని మోదీనని.. కానీ బిల్లా, రంగాలు ఆ పార్టీని పల్లెత్తు మాట అనకుండా కాంగ్రెసపైనే పరుష పదజాలం వాడుతున్నారని, అసలు కాంగ్రెసపార్టీ ఉండడమే మంచిది కాదన్న ధోరణిలో మాట్లాడుతున్నారని కేటీఆర్, హరీశ్‌పై నిప్పులు చెరిగారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా నిలవరించేందుకు వారు చేసే ప్రయత్నం.. మోదీని మూడోసారి ప్రధానిని చేయడానికి చేసుకున్న చీకటి ఒప్పందమన్న సంగతి ప్రజలు అర్థం చేసుకోలేరని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. బీజేపీని, మోదీని నిలవరించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని.. కేంద్రంలో తాము అధికారంలోకి వస్తేనే విభజన చట్టంలో రాష్ట్రానికి ఇచ్చిన హామీలు నూటికి నూరు పాళ్లు అమలవుతాయని రేవంత్ స్పష్టం చేశారు. ఆ హామీలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీని 17 లోక్‌సభ సీట్లలోనూ గెలిపించాలని రాష్ట్ర ప్రజలు, ప్రజాస్వామిక శక్తులు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.
లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన ప్రదేశ్ ఎన్నికల కమిటీ.. మంగళవారం గాంధీభవన్‌లో భేటీ అయింది. ఆ భేటీలో తీసుకున్న నిర్ణయాల గురించి ఆయన మీడియాకు వెల్లడించారు. త్వరలో జరగనున్న లోక్‌సభ, రాజ్యసభ ఎన్నికలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయించామని తెలిపారు.



## ఎమ్మెల్సీల ప్రమాణానికి
# హైకోర్టు బ్రేక్..

**యథాతథ స్థితి కొనసాగించాలని మధ్యంతర ఆదేశాలు**
**ఫిబ్రవరి 8 వరకు యథాతథ స్థితి**
**మధ్యంతర ఉత్తర్వులు జారీ**
**విచారణ మధ్యలో నియామకాలా?**
**హామీ ఇచ్చాక ముందుకెలా వెళతారు?**
**రాజ్‌భవన్‌కు హైకోర్టు సూటి ప్రశ్న**



## గ్రామాల్లో తాగునీటి నిర్వహణ
# విధులు సర్పంచ్‌లకే

### సీఎం కీలక నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 30 (అక్షరం న్యూస్):**
గ్రామాల్లో తాగునీటి నిర్వహణ విధులను సర్పంచులకు అప్పగించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇంటింటికీ నీళ్లను అందించే బాధ్యతను వాళ్లకే ఇవ్వాలని అన్నారు. అందుకు అవసరమైన విధివిధానాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామాల వరకు రక్షిత మంచి నీటిని సరఫరా చేసే బాధ్యతను మిషన్ భగీరథ విభాగమే తీసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డితో కలిసి సంబంధిత విభాగాల అధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ, నల్లాలు, పైపులైన్ల మెయింటెనెన్స్ మాత్రమే విడిగా సర్పంచులకు అప్పగించాలని ఈ సందర్భంగా సీఎం చెప్పారు. నెలాఖరుతో సర్పంచుల పదవీకాలం ముగిసిపోతుందని, ఆ తర్వాత అధికారులే తాగునీటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని సీఎం సూచించారు.
వచ్చే వేసవికాలంలో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కేవలం గోదావరి, కృష్ణా నదుల నుంచే రాష్ట్రమంతటికీ నీళ్లు ఇవ్వటం కాకుండా, కొత్తగా ఏర్పడ్డ

మిగతా 2లో..




## ఎక్కువ నీళ్లిచ్చే ప్రాజెక్టులను
## ప్రాధాన్యతగా తీసుకోవాలి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, జనవరి 30 (అక్షరం న్యూస్):**
సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి వెచ్చించే ప్రతిపైసా ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. తక్కువ నిధులతో ఎక్కువ నీళ్లు ఇచ్చే ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. సచివాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్ కోసం రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ రూపొందించిన బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. కాళేశ్వరం

మిగతా 2లో..


## మరింత
## దిగజారిన భారత్..

**అవినీతి సూచీలో 93వ ర్యాంకు**
**గత ఏడాది కంటే 8 స్థానాలు దిగువకు**




## మనిషి మెదడులో మస్క్ చిప్

'న్యూరాలింక్' సంస్థ అమర్చినట్టు తెలిపిన టెక్ బిలియనీర్
ఫోన్లు, కంప్యూటర్లకు వైర్‌లెస్‌గా అనుసంధానమై ఆలోచనతోనే వాటిని నియంత్రించగలిగే బ్రెయిన్-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్
పక్షవాతం, ఇతర సమస్యలతో మంచానికే పరిమితమైనవారి ఆలోచనలను వేగంగా కంప్యూటర్‌కు ప్రసారం చేసే వీలు



## ఏసీబీ కస్టడీకి
# అవినీతి తిమింగలం ..

**హైదరాబాద్, జనవరి 30 (అక్షరం న్యూస్):**
హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ కు ఎసిబి కస్టడీకి కోర్టు అనుమతి ఇచ్చింది.. కస్టడీ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు మంగళవారం విచారణ జరిపింది. 10 రోజుల కస్టడీ కోరుతూ నాంపల్లి కోర్టులో ఏసీబీ పిటిషన్ దాఖలు చేయగా, 8 రోజుల కస్టడీకి కోర్టు అనుమతినిచ్చింది. ఇక ఈ కేసులో బినామీల

మిగతా 2లో..



# రెచ్చిపోయిన మావోలు..

## పోలీసు క్యాంప్‌పై దాడి.. ఐదుగురికి గాయాలు

మావోయిస్టులు తమ ఉనికిని చాటుకునేందుకు మరోసారి రెచ్చిపోయారు. ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్ జిల్లా టేకులగూడెంలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ( క్యాంప్‌పై దాడికి తెగబడ్డారు. దీంతో.. పోలీసులు, మావోల మధ్య భీకర కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో 13 మంది జవాన్లు తీవ్ర గాయాలవ్వడంతో.. వారిని చికిత్స నిమిత్తం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా జగ్దల్‌పూర్ రిఫరల్ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన జవాన్లలో కొందరి పరిస్థితి

మిగతా 2లో..



# బీఆర్ఎస్, బీజేపీవి కుమ్మక్కు పాలిటిక్స్

రాజ్యసభ ఎన్నికల్లో అభ్యర్థులను నిర్ణయించే సర్వాధికారాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేంద్ర ఎన్నికల కమిటీకి అప్పగిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు చెప్పారు. అలాగే.. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానించామని, ఫిబ్రవరి 3 సాయంత్రం 5 గంటల వరకు గాంధీభవన్‌లో దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని చెప్పారు. జనరల్ సీట్లకు రూ.50 వేలు.. ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాలకు రూ.25 వేల చొప్పున దరఖాస్తు రుసుము వసూలు చేయనున్నట్లు తెలిపారు. దివ్యాంగులైతే రూ.25 వేల రుసుమునే తీసుకోవాలని భేటీలో నిర్ణయించామని.. వచ్చిన దరఖాస్తులన్నీ వడపోసి జాబితాను రూపొందిస్తామని వెల్లడించారు. ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ సభ్యులూ త్వరలోనే రాష్ట్ర పర్యటనకు వచ్చి దరఖాస్తులను పరిశీలించి.. కేంద్ర ఎన్నికల కమిటీకి నివేదిక ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 15-20 లోపల సీఈసీ సమావేశం జరిగి తెలంగాణ అభ్యర్థులపై అధిష్ఠానం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు.

సిద్ధాంతపరమైన పోరాటం..

కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనన్న కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ స్పందించారు. కాంగ్రెస్ పార్టీకంటూ ఒక సిద్ధాంతం ఉందని.. ఆ సిద్ధాంతపరంగా బీజేపీపై పోరాటం చేస్తోందని గుర్తుచేశారు. అట్లాంటి పార్టీ చిత్తశుద్ధిని కేటీఆర్ శంకిస్తున్నారంటే ఆయన ఆలోచన, అవగాహన ఎంతో అర్థంచేసుకోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ ఇక్కడి నుంచి నామినేషన్ వేసినట్లయితే.. ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకుంటేనే తెలంగాణ ప్రజలకు ఇక్కడి పార్టీలు గౌరవం ఇచ్చినట్లని పేర్కొన్నారు. ఆమె నామినేషన్ వేస్తే తెలంగాణ బిడ్డలు ఎవరూ పోటీ చేస్తారని తాను అనుకోవట్లేదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇటీవల తనను కలిసిన అంశంపై ప్రశ్నించగా.. ప్రజా సమస్యలపైకేసీఆర్, కేటీఆర్, హరీశ్ సహా ఏ ఎమ్మెల్యే తనను అపాయింట్‌మెంట్ అడిగినా ఇస్తానన్నారు. తాను అందుబాటులో లేకున్నా డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అందుబాటులో ఉంటారన్నారు. బీఆర్ఎస్ దోపిడీపై విచారణ మొదలైందని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. విభజన హామీలపై ప్రశ్నించగా.. "వాటి గురించి ఇంతవరకూ కేసీఆర్ అడిగిందీ లేదు.. మోదీ అమలు చేసిందీ లేదు" అని ధ్వజమెత్తారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అడిగేదీ, ఇచ్చేదీ తామేనన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే, రాహుల్‌ను ప్రధానిని చేయాలంటే తెలంగాణలోని సీట్లన్నీ కాంగ్రెస్ పార్టీనే గెలవాలన్నారు. భద్రాచలంలోనూ రాముడు ఉన్నారన్న రేవంత్.. బీజేపీ వాళ్లు వచ్చి దర్శనం చేసుకుంటానంటే తాము ఏర్పాట్లు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ దేవుణ్ని స్వార్థరాజకీయాలకు వాడుకోదన్నారు.

## మనిషి మెదడులో మస్క్ చిప్

మెదడు పొరల్లోని ఆలోచనలనే ఆదేశాలుగా మలిచి.. ఫోన్, కంప్యూటర్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుసంధానం చేసి, వాటిని నియంత్రించే వైర్‌లెస్ బ్రెయిన్ కంప్యూటర్ ఇంటర్‌ఫేస్ (బీసీఐ) ఇంప్లాంట్‌ను తొలిసారి ఒక వ్యక్తి మెదడులో అమర్చామని టెక్ బిలియనీర్ ఈలన్ మస్క్ ప్రకటించారు. ఈ తరహా ప్రయోగాల కోసం మస్క్ 2016లో ప్రారంభించిన 'న్యూరాలింక్' అనే స్టార్టప్ ఈ ఇంప్లాంట్‌ను అభివృద్ధి చేసింది.

మోటార్ న్యూరాన్ డిసీజ్ కారణంగా వీల్‌చైర్‌కే పరిమితమైన ప్రపంచ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త, కాస్మాలజిస్ట్ స్టీఫెన్ హాకింగ్ గుర్తున్నారా? కండరాలను నిర్వీర్యం చేసే వ్యాధి కారణంగా శరీరమంతా చచ్చుబడిపోయినా.. వీల్‌చైర్‌లో కూర్చుని తన బుగ్గ కండరాన్ని కదలించడం ద్వారా ఎన్నో అద్భుతమైన ప్రతిపాదనలను, సిద్ధాంతాలను ప్రపంచానికి అందించారాయన! కానీ అది చాలా క్లిష్టమైన ప్రక్రియ. ఆయన వీల్‌చైర్‌కి అమర్చిన కంప్యూటర్ తెరపై పదాలు వరుసగా వెళ్తుంటే.. తాను అనుకున్నపదం వచ్చినప్పుడు బుగ్గ కండరాన్ని కదల్చడం ద్వారా తాను చెప్పాలనుకున్న విషయాన్ని చెప్పేవారాయన. అంత కష్టం లేకుండా.. ఆయన మెదడులో ఒక ఇంప్లాంట్‌ను అమర్చి, అది వైర్‌లెసగా ఏ కంప్యూటర్‌కో, ఫోన్‌కో అనుసంధానమైపోయి.. ఆయన మెదడులో వచ్చిన ఆలోచనలను అక్షర రూపంలోకి మార్చే అవకాశం ఉంటే? అలాంటివాటిని 'బ్రెయిన్ కంప్యూటర్ ఇంటర్‌ఫేస్ (బీసీఐ)'గా వ్యవహరిస్తారు. అదుగో.. సరిగ్గా అలాంటి వైర్‌లెస్ బీసీఐ చిప్‌నే టెక్ బిలియనీర్ ఈలన్ మస్క్‌కు చెందిన 'న్యూరాలింక్' స్టార్టప్ అభివృద్ధి చేసింది. ఆ ఇంప్లాంట్‌ను సోమవారం ఒక వ్యక్తికి అమర్చామని.. ఆ వ్యక్తి చక్కగా కోలుకుంటున్నారని మస్క్ మంగళవారం ట్విటర్ ద్వారా ప్రపంచానికి తెలిపారు. ఆ ఇంప్లాంట్‌కు 'టెలీపతి' అనే పేరు పెట్టినట్టు వెల్లడించారు. ఆ ఇంప్లాంట్ కేవలం మన ఆలోచనతోనే ఫోన్, కంప్యూటర్ సహా ఏ ఎలక్ట్రానిక్ పరికరానికైనా అనుసంధానమై వాటిని నియంత్రిస్తుందని పేర్కొన్నారు. తొలిదశల్లో ఈ ఇంప్లాంట్‌ను.. రకరకాల కారణాల వల్ల తమ అవయవాలను కోల్పోయినవారికి ఉపయోగిస్తామని మస్క్ స్పష్టం చేశారు. "ఒక్కసారి ఊహించుకోండి.. స్టీఫెన్ హాకింగ్ (మోటార్ న్యూరాన్ డిసీజ్ కారణంగా వేలు కూడా కదపలేక కుర్చీకే పరిమితమైన ప్రపంచ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త) తన ఆలోచనలతోనే అత్యంత వేగంగా టైప్ చేసేవారికన్నా వేగంగా తన ఆలోచనలను ప్రసారం చేయగలిగితే? అదే నా లక్ష్యం" అని మస్క్ ట్వీట్ చేశారు. అయితే.. ఈ ఇంప్లాంట్ ఫోన్లు, కంప్యూటర్లను నియంత్రిస్తుందని మస్క్ చెప్పారు గానీ, అది ఇప్పుడే కాదు. ప్రస్తుతానికి న్యూరాలింక్ ప్రాథమిక లక్ష్యం ఏంటంటే.. ఈ ఇంప్లాంట్ ద్వారా మౌస్ కర్సర్‌ను, కీబోర్డును నియంత్రించడమే. ముమ్ముందు దశల్లో పూర్తిస్థాయిలో వాటిని నియంత్రించే అవకాశం ఉంటుందన్నది వారి ఆశాభావం.

ఏడేళ్లుగా పరిశోధనలు..

2016లో మస్క్ ప్రారంభించిన 'న్యూరాలింక్' స్టార్టప్ ఏడేళ్ల పరిశోధనల ఫలితమే ఈ ఇంప్లాంట్. దీన్ని సర్జరీ ద్వారా.. మెదడులో కదలికలను నియంత్రించే భాగానికి అనుసంధానం చేస్తారు. అలాగే, మన ఫోన్‌లో ఉన్న న్యూరాలింక్ యాప్‌కు దాన్ని కనెక్ట్ చేస్తారు. అప్పుడది మెదడులోని నాడుల కదలికలను ఆలోచనలుగా తర్జుమా చేసి, వాటిని ఆదేశాలుగా మలిచి న్యూరాలింక్ యాప్ ద్వారా కంప్యూటర్ లేదా ఫోన్‌ను నియంత్రించగలిగేలా చేస్తుందన్నమాట. ఈ ఇంప్లాంట్‌ను మానవులకు అమర్చి ప్రయోగాలు చేయడానికి అమెరికా ఔషధ నియంత్రణ సంస్థ ఎఫ్‌డీఏ గత ఏడాది మే నెలలో అనుమతిచ్చింది. దీంతో న్యూరాలింక్ సంస్థ 'ప్రైమ్ (ప్రిసైజ్ రోబోటికల్లీ ఇంప్లాంటెడ్ బ్రెయిన్ కంప్యూటర్ ఇంటర్‌ఫేస్)' పేరిట ట్రయల్స్‌ను ప్రారంభించింది. వెన్నుపూసకు గాయాలు కావడం వల్ల, అమ్యోట్రోఫిక్ లాటరల్ స్క్లెరోసిస్ (ఏఎల్ఎస్) వంటి వాటి వల్ల మంచానికే పరిమితమైనవారి నుంచి ఈ ట్రయల్స్‌లో పాల్గొనడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

ఎన్1.. ఆర్1

న్యూరాలింక్ సంస్థ తయారుచేసిన ఈ బ్రెయిన్-కంప్యూటర్ ఇంటర్‌ఫేసలో ముఖ్యమైనవి.. ఎన్1 ఇంప్లాంట్, దాన్ని మెదడులో అమర్చే ఆర్1 అనే సర్జికల్ రోబో. ఎన్1 ఇంప్లాంట్ ఒక నాణెం పరిమాణంలో ఉంటుంది. దాంట్లో.. చిప్, ఒక బ్యాటరీ, చిప్‌కు అనుసంధానంగా.. 1024 ఎలక్ట్రోడులను కలిగి ఉన్న 64 అత్యంత సన్నటి దారాలు (అవి వెంట్రుకలో 20వ వంతు ఉంటాయి) ఉంటాయి. ఆ చిప్‌ను ఆ చిప్‌ను ఆర్1 రోబో పుర్రె గుండా మనిషి మెదడులో అమరుస్తుంది. ఈ రోబో ఎత్తు 8 అడుగులు.

ఎంతవరకూ సురక్షితం?

జంతువులపై నిర్వహించిన ట్రయల్స్‌లో భద్రతాపరమైన ప్రోటోకాల్స్‌ను ఉల్లంఘించినందుకు న్యూరాలింక్‌కు జరిమానా కూడా పడింది. అంతేకాదు.. ఆ ట్రయల్స్‌లో భాగంగా జంతువులకు 'టెలీపతి' ఇంప్లాంట్‌ను అమర్చగా కొన్ని పక్షవాతానికి గురయ్యాయి. మరికొన్ని మూర్ఛ, మెదడువాపు వంటి సమస్యలతో ఇబ్బందిపడ్డాయి. ఈ ప్రయోగాల్లో దాదాపు 1500 దాకా జంతువులు (గొర్రెలు, కోతులు, పందులు) చనిపోయినట్టు రాయ్‌టర్స్ వార్తా సంస్థ సైతం ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ నేపథ్యంలోనే మానవులపై ప్రయోగానికి ఎఫ్‌డీఏ అనుమతులు రావడానికి చాలాకాలం పట్టింది. అయితే.. ప్రయోగం అంటేనే ఎంతవరకూ సురక్షితమో తెలియనిది. కాబట్టి.. ఈ ట్రయల్స్‌లో పాల్గొనేవారు ఆ విషయాన్ని తెలుసుకునే ముందుకు వస్తున్నారు.

ఇదే మొదటిది కాదు

బ్రెయిన్ కంప్యూటర్ ఇంటర్‌ఫేస్ ఇంప్లాంట్లు కొత్తవేమీ కావు. బ్లాక్‌రాక్ న్యూరోటెక్ అనే సంస్థ రెండు దశాబ్దాల క్రితమే 'యూటా యారే' అనే పేరుతో ఒక ఇంప్లాంట్‌ను అభివృద్ధి చేసింది. సింక్రాన్ అనే మరో సంస్థ కూడా గతంలో ఇలా బ్రెయిన్ ఇంప్లాంట్లను మనుషులకు అమర్చింది. అలాగే.. స్విట్జర్లాండ్‌కు చెందిన ఈపీఎఫఎల్ (ఎకోల్ పాలిటెక్నిక్ ఫెడరల్ ఇన్ లాసాన్) గత ఏడాది మే నెలలో.. ఒక పక్షవాత బాధితుడి మెదడులో ఇంప్లాంట్‌ను అమర్చి అతడు నడవగలిగేలా చేసింది. అతడి పేరు గెర్ట్ జాన్ ఆస్కామ్ (41). పన్నెండేళ్ల క్రితం సైక్లింగ్ పోటీల్లో అతడు ప్రమాదానికి గురయ్యాడు. వెన్నుపూసకు దెబ్బతగలడంతో అప్పట్నుంచీ వీల్‌చైర్‌కే పరిమితమైన జాన్‌మెదడులో.. స్విట్జర్లాండ్‌కు చెందిన ఒక సంస్థ అతడి బ్రెయిన్‌లో ఒక ఇంప్లాంట్‌ను అమర్చింది. అతడు నడవాలనుకున్నప్పుడు ఆ ఇంప్లాంట్ అతడి ఆలోచనను ఆదేశంగా మలచి నాడుల ద్వారా కాళ్లకు పంపుతుంది. సాధారణ ఆరోగ్యవంతుల్లాగా నడవలేకపోవచ్చుగానీ.. దానివల్ల అతడు అప్పుడే అడుగులు నేర్చుకునే పసిపిల్లల్లాగా నడుస్తున్నాడు. తాము రూపొందించిన ఇంప్లాంట్ ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని, దానిపై మరిన్ని పరిశోధనలు చేయాల్సి ఉందని దాన్ని తయారుచేసిన శాస్త్రజ్ఞులు తెలిపారు. కాగా, ప్రపంచవ్యాప్తంగా 42 మంది తమ మెదళ్లలో ఇలాంటి ఇంప్లాంట్లను కలిగి ఉన్నారని వాషింగ్టన్ పోస్ట్ వార్తాసంస్థ ఒక కథనంలో తెలిపింది.

బ్రెయిన్‌జాకింగ్ ముప్పు

టెక్నాలజీ రెండువైపులా పదునుండే కత్తి లాంటిది. అందుకు ఉదాహరణ కంప్యూటర్లు, ఫోన్లే. మన సౌలభ్యం కోసం తయారుచేసుకున్న ఈ పరికరాలను హ్యాక్ చేసి సమాచారాన్ని తస్కరించే దొంగలున్నట్టే.. పక్షవాతం కారణంగా కదల్లేని వారి శరీరంలో అమర్చే న్యూరల్ ఇంప్లాంట్లను వేరెవరైనా హ్యాక్ చేసి సదరు మనుషులను తాము చెప్పినట్టల్లా రోబోల్లా ఆడించే ప్రమాదం ఉందనే ఆందోళనలు చాలాకాలంగా ఉన్నాయి. నిజానికి 2022లో ఒక సందర్భంలో సాక్షాత్తూ ఈలన్‌మస్కే.. భవిష్యత్తులో మానవులు తమ బ్రెయిన్‌చిపలను ఎప్పటికప్పుడు వైర్‌లెసగా అప్‌గ్రేడ్ చేసుకుంటారు అని జోస్యం చెప్పాడు. అంటే మన ఫోన్‌లో ఆండ్రాయిడ్, ఐవోఎస్ అప్‌డేట్లు వైఫై ద్వారా వచ్చినట్టుగానే.. బ్రెయిన్ చిప్‌లను కూడా ఎప్పటికప్పుడు కొత్త సాఫ్ట్‌వేర్‌తో అప్‌డేట్ చేసుకునే వెసులుబాటు అన్నమాట. కానీ, ఆ అప్‌డేట్లలో బగ్స్ ఉంటే? అనే ప్రశ్నకు ఇప్పటిదాకా ఎవరిదగ్గరా సమాధానం లేదు. దీంట్లో ఇంకో ముప్పు కూడా ఉంది. ఇప్పుడు బాగా డబ్బున్నవాళ్లు ఖరీదైన ఫోన్లు కొనుక్కున్నట్టే.. భవిష్యత్తులో తమ బ్రెయిన్ ఇంప్లాంట్లకు అత్యంత ఖరీదైన అప్‌గ్రేడ్‌లు చేయించుకుని తెలివిని పెంచేసుకుంటే బాగా తెలివైనవాళ్లు.. తెలివి తక్కువగా ఉన్నవారు అనే వర్గాలుగా మానవాళి విడిపోతుందన్న ఆందోళనా కొందరిలో ఉంది

# ఎమ్మెల్సీల ప్రమాణానికి హైకోర్టు బ్రేక్..

**హైదరాబాద్, జనవరి 30 (అక్షరం న్యూస్):**

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకాలకు హైకోర్టు బ్రేక్ వేసింది. ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్ నియామక ప్రక్రియపై యథాతథ స్థితి కొనసాగించాలని మంగళవారం మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. యథాతథస్థితి ఉత్తర్వులు ఫిబ్రవరి 8వ తేదీ వరకు అమల్లో ఉంటాయని ప్రకటించింది. ఈ ఉత్తర్వులతో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా నియమితులైన కోదండరాం, అమీర్ అలీఖాన్ ప్రమాణ స్వీకారానికి బ్రేక్ పడింది. కోర్టులో పిటిషన్ విచారణలో ఉండగా కోదండరాం, అమీర్ అలీ ఖాన్‌ను ఎమ్మెల్సీగా గవర్నర్ నియమించడం పట్ల ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. పిటిషన్లు విచారణలో ఉండగా నియామక ప్రక్రియను ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించింది. తదుపరి విచారణ వరకు స్టేటస్ కో ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు ప్రకటించింది.

నమ్మకాన్ని వమ్ము చేశారు

పిటిషన్లు విచారణలో ఉండగా కోదండరాం, అలీఖాన్ అభ్యర్థిత్వాలను గవర్నర్ ఆమోదించారని పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాది ఆదిత్య సోంది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. వ్యాజ్యాల విచారణ పూర్తయ్యే వరకు ఎమ్మెల్సీల నియామక ప్రక్రియ చేపట్టబోమని గత విచారణ సమయంలో రాజ్‌భవన్ ప్రకటన చేసిందని గుర్తు చేశారు. దీంతో తమ ముందు వ్యాజ్యాలు విచారణలో ఉండగా నియామక ప్రక్రియను ఎలా కొన సాగిస్తారని అడ్వొకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డిని ధర్మాసనం ప్రశ్నించింది. అయితే, హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేదని, గత విచారణ సమయంలో పరస్పర ఒప్పందంలో భాగంగా తదుపరి విచారణ వరకు.. అంటే ఈ నెల 24వ తేదీ వరకు నియామకాలు చేపట్టబోమని హామీ ఇచ్చినట్టు చెప్పారు.

ఈ హామీని పొడిగించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోరలేదని.. అంటే, ఈ నెల 24 వరకే ఆ హామీ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యాక కోర్టులు జోక్యం చేసుకోడానికి వీల్లేదని, ప్రజాప్రాతినిధ్య చట్ట నిబంధనల ప్రకారం వెలువడిన నోటిఫికేషన్ నిలుపుదలకు కోర్టులకు అధికారం లేదని వాదించారు. దీనిపై పిటిషనర్ల తరఫు మరో న్యాయవాది మయూర్‌రెడ్డి స్పందిస్తూ, కోర్టుకు ఇచ్చిన హామీకి విరుద్ధంగా నియామకాల విషయంలో గవర్నర్ ముందుకు వెళ్లారని ఆరోపించారు. ఇది నమ్మకానికి సంబంధించిన విషయమని, నమ్మకాన్ని వమ్ము చేశారని అన్నారు. నమ్మకం దెబ్బతినేలా చేసిన చర్యలను అడ్డుకోవాలని కోరారు. ఇరుపక్షాల వాదనల తర్వాత ఈ నెల 24న జరిగిన విచారణ సమయంలో అందరి అభిప్రాయాల తర్వాతే తదుపరి విచారణను ఫిబ్రవరి 8వ తేదీకి వాయిదా వేసినట్టు ధర్మాసనం గుర్తు చేసింది. ఈ నేపథ్యంలో అప్పటికే ఇరుపక్షాల ఏకాభిప్రాయంతో ఇచ్చిన హామీ ఉండగా నియామకాల విషయంలో ముందుకు ఎలా వెళతారని ప్రశ్నించింది. ఎమ్మెల్సీల నియామకాల ప్రక్రియను నిలుపుదల చేయడం లేదని, అయితే, యథాతథస్థితి (స్టేటస్ కో) ఉత్తర్వులు జారీ చేస్తున్నామని వెల్లడించింది. ఉదయం విచారణ ముగిసిన తర్వాత మధ్యాహ్నం స్టేటస్ కో ఉత్తర్వులను వెలువరించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 8కి వాయిదా వేసింది.

విచారణలో ఉండగానే..

గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా కేసీఆర్ ప్రభుత్వం దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్రా సత్యనారాయణ పేర్లను సిఫారసు చేసింది. అయితే, వారికి రాజకీయ సంబంధాలున్నాయన్న కారణం చూపి గవర్నర్ తిరసరించారు. గవర్నర్ చర్య రాజ్యాంగ వ్యతిరేకమని పేరొంటూ దాసోజు, కుర్రా వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖ లు చేశారు. వీటిపై గత విచారణ సమయంలోనే హైకోర్టు.. గవర్నర్ నిర్ణయంపై సమగ్ర విచారణ చేపడతామని ప్రకటించింది. సాంకేతిక అంశా ల పేరుతో వ్యాజ్యాలపై విచారణ ముగించబోమని కూడా తేల్చి చెప్పిం ది. పిటిషన్ల విచారణార్హతతోపాటు గవర్నర్ నిర్ణయంపై న్యాయ సమీక్ష పరిధిపై కూడా విచారణ చేస్తామని వెల్లడించింది. ఆ పిటిషన్లపై ఫిబ్రవరి 8న తదుపరి విచారణ జరగాల్సి ఉండగా, కొత్త ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, సియాసత్ ఎడిటర్ అమీర్ అలీఖాన్ పేర్లను ప్రతిపాదించడం.. గవర్నర్ ఆమోదించటం చకచకా జరిగిపోయాయి. బుధవారం వారిద్దరు ప్రమాణస్వీకారం చేసేందుకు ఏర్పాట్లు కూడా జరిగాయి. ఎమ్మెల్సీ నియామక జీవో 12 ఈ నెల 27న వెలువడింది. ఈ జీవోను సవాల్ చేస్తూ పిటిషనర్లు మధ్యంతర పిటిషన్లను దాఖలు చేశారు. కోదండరాం, అమీర్ అలీఖాన్‌ను ప్రతివాదులుగా చేర్చాలన్న పిటిషన్లను సీజే జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారించింది.

# నేటి నుంచి బడ్జెట్ సమావేశాలు.. 19 బిల్లులకు ఆమోదం?

న్యూఢిల్లీ, జనవరి 30 :

నేటి నుంచి పార్లమెంట్ సమావేశాలు జరుగనున్నాయి. ప్రస్తుత 17వ లోక్‌సభకు ఇవే చివరి సమావేశాలు కానుండగా నూతన పార్లమెంటు భవనాన్ని ప్రారంభించాక తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాదిలోనే లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. బుధవారం ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాలు ఫిబ్రవరి 9వ తేదీ వరకు కొనసాగనున్నాయి. బుధవారం ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంటు ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. గురువారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ప్రస్తుత లోక్‌సభకు చివరి సమావేశాలు కావడంతో సుహృద్భావ వాతావరణంలో నిర్వహించాలని కేంద్రం యోచిస్తోంది. ప్రస్తుత సమావేశాల్లో 19 బిల్లులు ఆమోదించే అవకాశం ఉంది. శీతాకాల సమావేశాల్లో లోక్‌సభ, రాజ్యసభల్లో కలిపి 146 ఎంపీలను సస్పెండ్ చేయగా వారిలో 132 మందిపై దీన్ని ఆ సెషన్ వరకే పరిమితం చేశారు. మిగతా 14 మందిలో 11 మంది రాజ్యసభ సభ్యులు, ముగ్గురు లోక్‌సభ సభ్యులున్నారు. ఈ 14 మంది సభ్యుల కేసును ఉభయసభల ప్రివిలేజ్ కమిటీలకు పంపారు. జనవరి 12న లోక్‌సభ ప్రివిలేజ్ కమిటీ ముగ్గురు లోక్‌సభ సభ్యులపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసింది.

రాజ్యసభకు చెందిన ప్రివిలేజ్ కమిటీ మంగళవారం 11 మంది సభ్యులపై సస్పెన్షన్‌ను ఎత్తివేసింది. మరోవైపు.. బడ్జెట్ సమావేశాల్లో ప్రతి సమస్యపై చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆయా పార్టీల ఫ్లోర్ లీడర్లకు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మంగళవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించిన పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి ప్రహ్లాద్ జోషి ఈ మేరకు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, గత సమావేశాల్లో మోదీ ప్రభుత్వాన్ని పార్లమెంటు భద్రత, మహువా మొయిత్రా లోక్‌సభ సభ్యత్వ రద్దు అంశంపై నిలదీసిన ప్రతిపక్ష కూటమి ఈసారి ఉమ్మడి కార్యాచరణను ఇప్పటివరకూ ప్రకటించలేదు. కాగా, కేంద్రం తాజా ప్రవేశపెట్టే బడ్జెట్‌లో పీఎం కిసాన్ మొత్తాన్ని 50 పెంచి ఎకరాకు రూ.9 వేలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది



# మరింత దిగజారిన భారత్..

న్యూఢిల్లీ, జనవరి 30: గ్లోబల్ కరప్షన్ ఇండెక్స్‌లో భారత్ 93వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 85వ ర్యాంకులో నిలిచిన భారత్.. ఈ సారి మరింత దిగజారింది. ప్రపంచ వ్యాప్తంగా 180 దేశాలలో 2023 ఏడాదికి సంబంధించి ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ ఈ ర్యాంకులను విడుదల చేసింది.

ప్రభుత్వ రంగంలోని అవినీతిపై నిపుణులు, వ్యాపార వేత్తలు తదితరుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా 0 నుంచి 100 స్కేల్ ద్వారా ఈ సూచీని తయారు చేశారు. ఇందులో సున్నాను అత్యంత అవినీతిగా, 100ను స్వచ్ఛమైనదిగా లెక్కకడుతూ స్కోర్ ఇచ్చారు. 2023లో భారత్ స్కోర్ 39 కాగా, 2022లో ఈ స్కోర్ 40గా ఉన్నది.

## గ్రామాల్లో తాగునీటి నిర్వహణ విధులు సర్పంచ్‌లకే

రిజర్వాయర్లను తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. అందుకు అనుగుణంగా కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. దీంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేయటం సులభమవుతుందని, తక్కువ ఖర్చుతో సాధ్యమవుతుందని అన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, రంగనాయక్ సాగర్ లాంటి కొత్తగా ఏర్పడ్డ రిజర్వాయర్లన్నింటినీ తాగునీటికి వాడుకోవాలని అన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద కేటాయించిన రూ.10 కోట్లలో ఒక కోటి రూపాయలను తాగునీటి అవసరాలకు ఖర్చు చేయాలని ఆదేశించారు.

రాష్ట్రంలో ఉన్న స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని, వాళ్లకు ఆర్థికంగా చేయూతను అందించే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ స్కూళ్లు, గురుకులాలు, హాస్టళ్ల విద్యార్థినీవిద్యార్థులు, పోలీసులకు అందించే యూనిఫాంలు కుట్టించే పనిని ఈ సంఘాల మహిళలకు అప్పగించాలని సూచించారు. అవసరమైతే తగిన శిక్షణను ఇచ్చి వారిని ప్రోత్సహించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

## ఎక్కువ నీళ్లిచ్చే ప్రాజెక్టులను ప్రాధాన్యతగా తీసుకోవాలి

ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాణహిత ప్రాజెక్టును పూర్తి చేయడంతో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని ప్రజల తాగు, సాగు నీరు అవసరాలను తీర్చే అవకాశం ఉన్నదన్నారు. ప్రాణహిత ప్రాజెక్టును పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో కరీంనగర్ జిల్లాకు సాగునీరు ఇవ్వొచ్చన్నారు. తక్కువ బడ్జెట్‌తో వీటిని పూర్తి చేయడానికి తగిన ప్రణాళికలు రూపొందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నల్లగొండ జిల్లాలో 4లక్షల ఎకరాలను సాగులోకి తీసుకురావడానికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్, నక్కలగండి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి టాప్ ప్రియార్టీగా పెట్టుకోవాలన్నారు. రీ డిజైన్ పేరిట గత ప్రభుత్వం చేపట్టిన సీతారామ ప్రాజెక్టు పూర్తి కావడానికి జాప్యం జరుగుతున్న క్రమంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో డిజైన్ చేసిన రాజీవ్ సాగర్ ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేసి ఎన్ఎస్‌పీఎల్ రెండో జోన్‌లో కెనాల్‌కు లింక్ చేయడంతో ఖమ్మం జిల్లాలోని రైతులకు సాగునీటి ఎద్దడి లేకుండా ఉంటుందన్నారు.

చెక్ డ్యాంల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. చెక్ డ్యాంల నిర్మాణానికి శాస్త్రీయంగా డిజైన్ చేసుకోవాలన్నారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2024 జూన్ నాటికి పూర్తయ్యే పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యతగా తీసుకొని యుద్ధ ప్రాతిపదికన వాటి పనులు పూర్తి చేయాలన్నారు. వీటికి నిధుల కొరత లేకుండా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. వచ్చే సంవత్సరం నాటికి 6లక్షల ఎకరాలను సాగులోకి తీసుకువచ్చే విధంగా ప్రాధాన్యత క్రమంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రణాళికలు తయారు చేశామన్నారు.

ఎస్ఎల్‌బీసీ, నక్కలగండి, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కావాల్సిన నిధులను సముచితంగా ఇవ్వాలని కోరారు. సాగునీటి ప్రాజెక్టులకు వెచ్చించిన నిధులు, చేసిన ఖర్చులు, ఇప్పటి వరకు జరిగిన పురోగతి పనులు, ఇంకా చేయాల్సిన పనుల వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. సమావేశంలో హాజరైన ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, ఈఎన్సీ మురళీధర్ రావు, ఫైనాన్స్ జాయింట్ సెక్రటరీ హరిత, డిప్యూటీ సీఎం సెక్రెటరీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న రాయితీ పెండింగ్ చలాన్ల గడువు

**హైదరాబాద్, జనవరి 30 (అక్షరం న్యూస్):**

రాష్ట్ర వ్యాప్తంగా రాయితీ పెండింగ్ చలాన్ల గడువు జనవరి 31తో ముగియనుంది. మరోసారి గడువు పొడిగించేది లేదని ఇప్పటికే పోలీసు శాఖ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబర్ 27వ తేదీ నుంచి పెండింగ్ చలాన్లు చెల్లించేందుకు 15 రోజులు అవకాశం కల్పించిన సంగతి తెలిసిందే. కానీ సాంకేతిక సమస్యల కారణంగా ఆ గడువును ఈ నెల 31 వరకు పొడిగించారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలకు 80 శాతం, ఆర్టీసీ బస్సులకు 90 శాతం, ఇతర వాహనాలకు 60 శాతం రాయితీ ప్రకటించడంతో మంచి స్పందన వచ్చింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం పెరిగింది.

## రెచ్చిపోయిన మావోలు..

విషమంగా ఉందని తెలుస్తోంది.కాగా.. మావోల దాడిచేసిన ఈ జవానుల భద్రతా శిబిరాన్ని ఈ మధ్యనే ఏర్పాటు చేయడం జరిగింది. ఎల్లప్పుడూ ఘర్షణలు చోటు చేసుకునే ఈ ప్రాంతంలో స్థానిక కమ్యూనిటీ శ్రేయస్సును మెరుగుపరిచేందుకు, వారికి ప్రాథమిక సౌకర్యాలు అందించాలన్న లక్ష్యంతో.. ఈ ఏడాది జనవరి 30వ తేదీన ఈ భద్రతా శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. అయితే.. ప్రారంభించిన కాసేపటికే మావోలు అదును చూసి ఈ దాడికి పాల్పడ్డారు. కాగా.. ఛత్తీస్‌గడ్‌లో పలు జిల్లాల్లో అధిక భాగం నక్సలైట్ల ప్రాబల్యం ఉన్నది. ఇందులో సుక్మా జిల్లా ఒకటి.

## ఏసీపీ కస్టడీకి అవినీతి తిమిగలం ..

విచారణ, ఆస్తులపై దర్యాప్తు చేయాలన్న ఏసీబీ.. ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసింది. అధికారులను సైతం ఏసీబీ విచారించనుంది. హెచ్ఎండీఏ, రేరా, మెట్రోలో జరిగిన అక్రమాలపై ఏసీబీ ఆరా తీయనుంది. హైరేస్ బిల్డింగ్ అనుమతుల్లో అక్రమాలపై విచారణ చేపట్టనుంది. కోర్టులను సైతం తప్పుదోవ పట్టించి వివాదస్పద భూముల్లో అనుమతులు ఇచ్చినట్లు ఏసీబీకి పలు ఫిర్యాదులు అందాయి. దీంతో ఏసీబీ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పుప్పాలగూడ 447సర్వే నంబర్‌లో అనుమతులపై సూర్య ప్రకాష్ అనే వ్యక్తి ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఇప్పటికే రూ.100 కోట్ల విలువైన బాలకృష్ణ అక్రమ ఆస్తులను గుర్తించారు. బాలకృష్ణను కస్టడీకి తీసుకుని విచారిస్తే అక్రమ ఆస్తులు మరింత పెరిగే అవకాశం ఉంది.

## డిస్కంలలో తాత్కాలికంగా డైరెక్టర్ల నియామకం..!

హైదరాబాద్ : రాష్ట్రంలోని డిస్కంలలో మొత్తం ఏడుగురు డైరెక్టర్లను తాత్కాలికంగా నియమించారు. పూర్తిస్థాయి డైరెక్టర్లను నియమించి, వారు బాధ్యతలు స్వీకరించేంత వరకు ప్రస్తుతం నియమించిన తాత్కాలిక డైరెక్టర్లు సంస్థల కార్యలాపాలను నిర్వహిస్తారని రెండు డిస్కంల సీఎండీలు మంగళవారం జారీచేసిన ఉత్తర్వుల్లో తెలిపారు. దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ (ఎస్‌పీడీసీఎల్)లో సీజీఎంగా ఉన్న కె.రాములును డైరెక్టర్ కమర్షియల్, ఐపీసీ అండ్ ఆర్ఏసీగా నియమించారు. ప్రాజెక్ట్స్ సీజీఎం కె.నందకుమార్‌ను డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ఐటీ, ఈఏ, డీపీఈ అండ్ అసెస్‌మెంట్స్)గా, సీజీఎంగా ఉన్న ఎన్.నర్సింహులును డైరెక్టర్ (ఆపరేషన్స్, పీ అండ్ ఎంఎం)గా, సీజీఎం కె.సుధామాధురిని డైరెక్టర్ (ఫైనాన్స్, హెచ్ఆర్ అండ్ ఐఆర్)గా నియమిస్తూ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ఉత్తర్వులు జారీ చేశారు.అలాగే ఉత్తర ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ (ఎన్‌పీడీసీఎల్)లో సీజీఎంగా ఉన్న టి.సదర్‌లాల్‌ను డైరెక్టర్ (ప్రాజెక్ట్స్)గా, సీజీఎం వి.మోహన్‌రావును డైరెక్టర్ (ఆపరేషన్స్)గా, సీజీఎం బి.అశోక్‌కుమార్‌ను డైరెక్టర్ (హెచ్ఆర్డీ అండ్ ఐఆర్)గా నియమిస్తూ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కె.వరుణ్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. పూర్తిస్థాయి డైరెక్టర్లను నియమించే వరకు ప్రస్తుతం నియమించిన తాత్కాలిక డైరెక్టర్లుగా బాధ్యతలు నిర్వర్తిస్తారు.

# ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-అభివృద్ధి పనుల పురోగతిపై ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ**
**-రోడ్లు, డ్రైయిన్ నిర్మాణానికి ప్రాధాన్యత కల్పించి వేగవంతంగా పూర్తి చేయాలి**
**-ఎస్.డి.ఎఫ్., డి.ఎం.ఎఫ్.టి, సి.డి.పి, సి.ఎస్.ఆర్., సి.బి.ఎఫ్. పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి -30 అక్షరం న్యూస్**

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎస్.డి.ఎఫ్., డి.ఎం.ఎఫ్.టి, సి.డి.పి, సి.ఎస్.ఆర్., సి.బి.ఎఫ్. ఫండ్స్ అభివృద్ధి పనుల పురోగతిపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జిల్లాలో ఎస్.డి.ఎఫ్., డి.ఎం.ఎఫ్.టి, సి.డి.పి, సి.ఎస్.ఆర్., సి.బి.ఎఫ్. ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ఇక నుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ నిర్వహించి పురోగతి సమీక్షించడం జరుగుతుందని, ఇప్పటివరకు ప్రారంభం కాని పనులలో అత్యంత అవసరమైన పనులను అధికారులు గుర్తించి వెంటనే ప్రారంభం చేసి రాబోయే సమావేశం నాటికి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు, డ్రైయిన్, లైటింగ్ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మంజూరు చేసిన గర్ల్స్ టాయిలెట్ నిర్మాణ పనులు, అంగన్వాడి కేంద్రాల పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేయాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద మంజూరు చేసిన పనులలో ప్రారంభించిన వాటిని త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని, జిల్లా వ్యాప్తంగా ఒకే విధంగా బస్సు షెల్టర్లు ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గతంలో వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చోట డ్రైయిన్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే సమావేశానికి అధికారులు ప్రస్తుతం జరుగుతున్న పనుల వివరాలు, ఆ పనులు పూర్తయ్యే తేదీని తెలియజేస్తూ రిపోర్టు సమర్పించాలని, జిల్లా వ్యాప్తంగా వాటర్ లాగింగ్ జరగకుండా అవసరమైన చోట్ల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని, వైకుంఠధామానికి రోడ్డు మార్గం ఉండే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.డి.ఎఫ్., డి.ఎం.ఎఫ్.టి, సి.డి.పి, సి.ఎస్.ఆర్., సి.బి.ఎఫ్ నిధుల కింద మంజూరు చేసిన పనుల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, ఈఈ పంచాయతీ రాజ్ బి.గిరీష్ బాబు, పంచాయతీరాజ్ శాఖ ఎస్. ఈ. సిహెచ్. రషీద్, ఈఈ ఆర్ అండ్ బీ సి. రాములు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎల్పీ గనిని సందర్శించిన డిఎంఎస్ బిశ్వనాథ్ బెహరా




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 30 అక్షరం న్యూస్:**

విద్యుత్ ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలను తూచా తప్పక పాటించాలని, అనుక్షణం అప్రమత్తతతో విధులు నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ( ఎలక్ట్రికల్) సౌత్ సెంట్రల్ జోన్,హైదరాబాద్ బిశ్వనాథ్ బెహరా అన్నారు.మంగళవారము ఆయన ఏ. ఎల్ .పి గనిని సందర్శించారు. ముందుగా గని ఆవరణలో గల సబ్ స్టేషన్ లోని ట్రాన్స్ఫారం లు పరిశీలించారు. అనంతరం గని లోపలికి వెళ్ళి లాంగ్ వాల్ 3వ ప్యానల్ ఏర్పాటు కోసం అమర్చిన విద్యుత్తు పరికరాలు, ఏవిధంగా అమర్చడం, వాటి పనితీరు మొదలగు పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు,సలహాలు,సూచనలు ఇచ్చారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యుత్తును ఉపయోగించే సమయంలో రక్షణ సూత్రాలను తూచా తప్పక పాటించాలని, అందుకోసం భద్రత పరికరాలను తప్పక వాడాలని( ధరించాలని) ,విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అనుక్షణం అప్రమత్తతతో విధులను నిర్వహించాలని సూచించారు.వారికిఏ.పీ.ఏ, జీ.ఎం. కే.వెంకటేశ్వర్లు గనిలో చేపడుతున్న భద్రత చర్యల వివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సీతారామం, ప్రాజెక్ట్ ఇంజనీర్ టీ. రఘురాం,
ఎస్.ఓ.ఎం. కే.జనార్ధన్, సేఫ్టీ ఆఫీసర్ ఎం. రమేష్, ఎస్.ఇ.బాలరాజు, ఇ.ఇ అన్వేష్ లతోపాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను, పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**-అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**
**-జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా జిల్లా అధికారులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-30 అక్షరం న్యూస్**

స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను, ప్రాణ త్యాగాలను స్మరించుకుని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టర్ సమావేశం మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీజి వర్ధంతి సందర్భంగా జిల్లా అధికారులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు.అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి దేశ స్వాతంత్ర్యంలో మహాత్మా గాంధీ ప్రత్యేక పాత్ర పోషించారని, గాంధీజీ స్వేచ్ఛ కోసం సత్యం, అహింస మార్గాన్ని ఎంచుకొని పలు ఉద్యమాలు చేశారన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల పోరాటాలు, ప్రాణ త్యాగాలు వెలకట్టలేని వని, వారి ఆశయాలను, విలువలను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఆదర్శవంతంగా ముందుకు నడవాలని అధికారులతో అన్నారుప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న మనం స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకొని విధుల పట్ల నిజాయితీగా, నిబద్దతతో, అంకితభావం కలిగి ఉండి, సమన్వయంతో ప్రజలకు విలువైన సేవలు అందించాలని, తద్వారా మన ప్రాంతానికి, ప్రభుత్వానికి, మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి నివారణకు కృషి చేయాలి




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 30 అక్షరం న్యూస్:**

కుష్టి వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ప్రపంచ కుష్టి వ్యాధి నివారణ దినోత్సవం ఏర్పాటు చేసారు. కుష్టి వ్యాధి నివారణకు కృషి చేయాలి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పెండ్లి రమ్య, ఎంఎల్ హెచ్ పీ కర్రావుల. నవ్యశ్రీ, వార్డ్ సభ్యులు బొంగురాల రవి, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, ఏ.ఎన్.ఎం అంగూరి.విజయ లక్ష్మి, గడ్డం సునీత,మేడ స్వరూప,పంజా సంపత్,పోస్టు మాస్టర్ వెంకన్న, జక్కుల ఆశాలు అంగూరి రమేష్, గుండ రాధయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం.




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 30, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండలంలోని చిన్న కల్వాల గ్రామంలో మంగళవారం రోజు నివేద వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు పలు రకాల కుట్టు మిషను కోర్సులలో శిక్షణకార్యక్రమాన్ని సర్పంచ్ ఏరుకొండ రమేష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. గ్రామాల్లో మహిళలకు వృత్తి ఉపాధి కొరకు శిక్షణ నేర్పించి, అనంతరం 30-%. సబ్సిడీపై కుట్టు మిషన్లు అందజేస్తామని ఫౌండేషన్ జిల్లా ఇంచార్జి మమత పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ నిర్వహకురాలు శారద సూచించారు.

## గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన సర్పంచ్



**కొడకండ్ల,జనవరి30(అక్షరం న్యూస్):**

కొడకండ్ల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సర్పంచ్ పసునూరి మధుసూదన్. అనంతరం ఆయన మాట్లాడుతూ సత్యం,అహింసా మార్గాల ద్వారా భారత దేశానికి స్వేచ్ఛ,స్వాతంత్ర్యా లను అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీజీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోయిని రమేష్, కార్యదర్శి శ్రీనివాస్,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన డాక్టర్ : కాళీ ప్రసాద్.





**హనుమకొండ, పరకాల, జనవరి 30, అక్షరం న్యూస్.**

పరకాల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేరెళ్ళ పరశురామ్ ఇల్లు విద్యుత్ షాట్ సర్క్యూట్ తో దగ్ధమవడంతో మంగళవారం పరకాల నియోజకవర్గం కాంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ,పరకాల మాజీ శాసనసభ్యులు బిక్షపతి గారలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. అదే విధంగా హన్మకొండ జిల్లా నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు మేకల రాజావీరు తమ్ముడు నిన్న రాత్రి గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హత్యకు గురైన దళితశక్తి ప్రోగ్రాం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల యుగేంధర్ పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నర్సక్కపల్లె గ్రామానికి చెందిన కేశిరెడ్డి సంజీవ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇందులో రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంతులాలు ,పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, నడికూడా అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు పర్నెం రవీందర్ రెడ్డి, దుబాసి వెంకటస్వామి , పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్ , ఉపాధ్యక్షులు నాగెల్లి రంజిత్ , ముత్యాల దేవేందర్ , మాచ బోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కౌకొండలో యువకుడి దారుణ హత్య

**మృతుడు దర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి**



**హనుమకొండ,**
**పరకాల, జనవరి 30, అక్షరం న్యూస్.**

హనుమకొండ జిల్లా నడికూడ మండలం కౌకొండలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల యుగేందర్ (35) సోమవారం అర్ధరాత్రి దారుణ హత్యకు గురయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. కౌకొండ గ్రామానికి చెందిన మేకల సారమ్మ ఇటీవల మృతి చెందగా సోమవారం కుటుంబ సభ్యులు దశదినకర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా సారమ్మ జ్ఞాపకార్థం బంధుమిత్రులు చిందుకళాకారులతో కథ చెప్పించారు. చిందు కళాకారుల కథను చూడడానికి వెళ్ళిన యుగంధర్ కొంతమంది మిత్రులతో కలిసి కథ జరుగుతున్న ప్రాంతంలో చలిమంట కాగుతుండగా మేకల సిద్దు అనే యువకుడు తన వెంట తెచ్చుకున్న గొడ్డలితో యుగేందర్ పై విచక్షణారహితంగా దాడి చేయడంతో యుగంధర్ అక్కడికక్కడే రక్తపు మడుగులో కుప్పకూలాడు. దీంతో గ్రామస్తులు యుగేందర్ ను ప్రైవేట్ వాహనంలో పరకాలలోని సివిల్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. యుగంధర్ హత్యకు భూ సంబంధమైన పాత కక్షలే కారణంగా గ్రామస్తులు చర్చించుకోవడం గమనార్హం. నిందితుడు సిద్దూని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

## కుష్టి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 30 అక్షరం న్యూస్ :**

రామగిరి మండలం లోని పన్నూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రపంచ కుష్టి వ్యాధి నివారణ దినోత్సవం ను ఉద్దేశించి సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి ఆధ్వర్యం లో కుష్టి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కార్యదర్శి ఆకాష్,ఏ న్ ఎం శారద, ఆశావర్కర్లు శిరీష, సుమలత,గ్రామ ప్రజలు,సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

**మేకల యుగేంధర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన చల్లా.**

**హనుమకొండ, పరకాల, జనవరి 30, అక్షరం న్యూస్.**

పరకాల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేరెళ్ళ పరశురామ్ ఇల్లు విద్యుత్ షాట్ సర్క్యూట్ తో దగ్ధమవడం జరిగింది. మంగళవారం ఉదయం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దగ్ధమైన ఇంటిని పరిశీలించారు. అనంతరం ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు. నడికూడ మండలం కౌకొండ గ్రామంలో నిన్న రాత్రి గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హత్యకు గురైన దళితశక్తి ప్రోగ్రాం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల యుగేంధర్ పార్థివ దేహాన్ని పరకాల పోస్టుమార్టంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యుగెందర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.వారితో పాటు ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## పౌర హక్కులపై అవగాహన అవసరం

**- సర్పంచ్ రామగిరి లావణ్య**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 30 అక్షరం న్యూస్:**

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు.. మంగళవారం రామగిరి మండలం ముత్యాల గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ రాజబాపు, ఎస్ ఐ మదుసూధన్, కార్యదర్శి పర్శరాం, హెచ్ ఎం బాలశివా రెడ్డి, హెల్తు సూపర్ వేజర్ సీతారాములు, హెల్త్ డిపార్ట్ మెంట్ లతా, ఏ ఎన్ ఎం స్వరూప, ఆశ, నీల, గ్రామస్థులు రాము, అంకయ్య నవీన్, రాకేష్, గట్టయ్య, తిరుపతి, సాగర్, కృష్ణతదితరులు పాల్గొన్నారు




## నూతన ఎస్సై కొండల్ రావును సన్మానించిన అడపా అనిల్ చౌదరి బృందం..

**ఖమ్మం/తల్లాడ జనవరి 30 (అక్షరంన్యూస్)**

తల్లాడ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన బి. కొండలరావును కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం నాయకులు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సైకి ఆయన పుష్పగుచ్ఛం అందించి శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కళ్యాణపు శ్రీను, వరికొల్లి రమేష్, తోట శ్రీకాంత్, కిన్నెర శ్రీను, నల్లగొండ శంకర్, వంశీ, నున్న వెంకటేశ్వరరావు, నున్నా రామారావు, తెనాలి సత్యం, తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడం మనందరి బాధ్యత.

**పోచారం గుట్టల పరిశీలించిన అడిషనల్ కలెక్టర్, పరకాల ఎమ్మెల్యే.**





**హనుమకొండ, పరకాల, జనవరి 30, అక్షరం న్యూస్.**

నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడం ఆ ప్రాంత ప్రజల అభివృద్ధికి ఉపయోగపడేలా కృషి చేసేందుకే పోచారం గుట్ట ప్రభుత్వ భూమిని సందర్శించడం జరుగిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా పరకాల మండలం పోచారం గ్రామంలోని ప్రభుత్వ భూములను అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి తో పాటు రెవెన్యూ అధికారులతో కలిసి మంగళవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిసందర్శించారు. పోచారం గుట్ట పైకి ఎక్కి చుట్టుపక్కల భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందాల్సిన పరకాల గ్రామస్థాయిలో అభివృద్ధిలో వెనుకబడిపోయిందని, రైతులు పంటల ఉత్పత్తిలో రాష్ట్రంలోనే ముందు ఉన్నారని రెవెన్యూ కూడా జిఎస్టి అధికంగా ఇస్తున్నారని అభివృద్ధిలో మాత్రం రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతంగా మిగిలిపోయిందని అన్నారు. ఎన్నికల సమయంలో పరకాలను విద్యా వైద్య ఉపాధి రంగాలతో పాటు వ్యవసాయ రంగంలో అభివృద్ధి చేసి పరకాలకు గుర్తింపు తీసుకురావాలని ప్రజలు కోరడం జరిగిందని తాను ఎమ్మెల్యేగా గెలిచిన మరుక్షణం నుండి ఆ దిశగా ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. భూమి ఉంటే అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని భూమి లేకుంటే ప్రభుత్వ పథకాలు సంస్థలు ఏర్పాటు చేయలేని పరిస్థితి ఉంటుందని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడం ఆ ప్రాంత ప్రజల అభివృద్ధికి ఉపయోగపడేలా కృషి చేసేందుకే పోచారం గుట్ట ప్రభుత్వ భూమిని సందర్శించడం జరుగిందని ఆయన అన్నారు. రైతులు నిరుద్యోగ యువతకు ఆదాయం పెంపొందించే దిశలో ప్రయత్నమే పోచారం గుట్ట ప్రాంతాన్ని సందర్శించడం జరిగిందని సర్వేనెంబర్ 625 ప్రభుత్వ గుట్టగా 235 ఎకరాలు ఉన్నదని అందులో 101 ఎకరాలు గుట్ట ప్రాంతం 88 ఎకరాలు భూమి అసైన్ భూమి అందులో 38 ఎకరాలు రైతులకు పట్టాలు ఇవ్వడం జరిగిందని మిగతా 50 ఎకరాలు అసైన్ మిగిలి ఉందని అన్నారు. రైతుల, నిరుద్యోగ యువతను దృష్టిలో పెట్టుకొని రైతులకు న్యాయం చేస్తూనే ఇంటిగ్రేటెడ్ ప్రాసెస్ యూనిట్ ఏర్పాటుకు మొదటి ప్రాధాన్యతగా తీసుకోవడం జరుగుతున్నదని అందుకు 100 ఎకరాలు ఉంటే ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు ముందుకు వస్తాయని తద్వారా రైతుల పత్తి చేసిన పంటలు గిట్టుబాటు ధరతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆ ప్రయత్నంలో భాగమే అడిషనల్ కలెక్టర్ తో పాటు రెవెన్యూ అధికారులతో సందర్శించడం జరుగుతున్నదని వారం రోజుల్లోగా గ్రౌండ్ సర్వే చేసి నివేదిక ఇవ్వాలని కోరడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా వాటి పరిరక్షణకు కృషి చేస్తూనే వాటిని ఏ విధంగా ప్రజాప్రయోజనాలకు వినియోగించుకోవాలని చిత్తశుద్ధితో ప్రణాళికతో తాను పనిచేస్తానని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రశాంత వాతావరణంలో రైతులకు న్యాయం జరిగేలా తాను చిత్తశుద్ధితో కృషి చేస్తానని రైతులు సహకరించాలని ఆయన కోరారు.

# జంతు సంరక్షణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-జంతు సంరక్షణ చర్యలపై రూపొందించిన పోస్టర్ ను, కుక్క కాటుకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -30 అక్షరం న్యూస్**

జంతు సంరక్షణకు పాటించాల్సిన నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, నిబంధనల మేరకు జంతువులను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ లతో కలిసి జంతు సంరక్షణ చర్యలపై రూపొందించిన పోస్టర్ ను, కుక్క కాటుకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రంను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జంతు సంరక్షణకు భారత ప్రభుత్వం జాతీయ జంతు కళ్యాణ మండలిని (ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా) ను స్థాపించిందని, వీధి కుక్కలు జంతువుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు.కుక్క కాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కుక్క ఒకవేళ కరిస్తే వెంటనే తీసుకోవాల్సిన ప్రథమ చికిత్స పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ,జి ప్రకారం అడవులు, సరస్సులు, నదులు వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని రక్షించడం, జీవుల పట్ల కరుణ కలిగి ఉండడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని కలెక్టర్ తెలిపారు. పెంపుడు జంతువులకు తప్పకుండా క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని, వాటిని నిర్దయగా బయట వదిలి వేయవద్దని, పశువులను ఇతర జంతువులను, పక్షులను రవాణా చేసే సమయంలో తప్పనిసరిగా జంతు రవాణా నిబంధనలు పాటించాలని, వన్యప్రాణులను చూస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించి వాటిని సురక్షిత అటవీ ప్రాంతానికి తరలించుటకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. వీధి కుక్కలను చంపుట వేరే ప్రాంతాలకు తరలించుట, హింసించుట నేరమని, జంతు సంరక్షణ కొరకు సేవ చేయు వారికి, స్వచ్ఛంద సంస్థలకు ప్రతి పౌరుడు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తులు సమర్పించాలి

**జి.ఎం. ఇండస్ట్రీస్ ఎస్.మధుసూదన చారి**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -30 అక్షరం న్యూస్**

రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కొరకు దరఖాస్తులను సమర్పించాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన చారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆహార శుద్ధి సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో పెద్దపెల్లి జిల్లాలో ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్(%ూవీఖీవీజు%) స్కీం కింద 35 శాతం రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు మంజూరు కొరకు జనవరి 31 నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.జిల్లాలోని రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత, స్వయం సహాయ సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రైవేట్ ఆహార పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ యువత, ఎవరైనా ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. అదే విధంగా రైస్ మిల్లులు, వాటికీ సంబంధించిన సార్ట్ టెక్స్, ఎఫ్.ఆర్.కె. మిషనరికి సంబంధించి సబ్సిడీ రుణ సదుపాయం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.తమ దరఖాస్తును పూర్తి వివరాలతో ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, కరెంట్ బిల్లు, యూనిట్ యొక్క సంబంధించిన వివరాలతో జిల్లా డి.ఆర్.పి. మియాపురం రామకృష్ణను లేదా సెల్ నంబర్ 6305345388 లో సంప్రదించాలని, తమ దరఖాస్తును సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రూమ్ నెం. 231 లో గల జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయంలో సమర్పించాలని ఎస్.మధుసూదన చారి ఆ ప్రకటనలో తెలిపారు.

## జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...!

**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జనవరి - 30 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి దుబ్బ రాజరాజేశ్వర స్వామి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో వచ్చే నెల 8, 9 రోజున జరిగే మాఘఅమావాస్య జాతర పోస్టర్ ను , గ్రామ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించారు.కమిటీ సభ్యులు ఆది శ్రీనివాస్ కి పూల బొకే అందజేసి , శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలోని శ్రీ దుబ్బ రాజరాజేశ్వర స్వామి వారి మాఘ అమావాస్య జాతర మహొత్సవం తేదీ 8.02.2024 మరియు 9.02. 2024 గురువారం ,శుక్రవారం రోజున జరుగుతుందని ,గురువారం రోజున సాయంత్రం 5-30ని'లకు పోచమ్మ బోనాల కార్యక్రమం ఉంటుందని ,శుక్రవారం శివ కళ్యాణం ,రథోత్సవం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుబ్బ రాజన్న ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సూర మల్లయ్య , సూర రాజమల్లయ్య ,సూర మొగ్గయ్య ,గుంట మల్లయ్య ,ఏముండ్ల నాగయ్య ,గుంట బాలయ్య, గుంటి కొమురయ్య, చెట్టిపల్లి మల్లారెడ్డి , మధుకర్ ,రవి , రొండి రాజు,బండి కొండయ్య , అచ్చ వినోద్ , రొండి లక్ష్మణ్ ,రొండి తిరుపతి ,దయ్యాల అంజయ్య,మాసం విష్ణ , బండి శ్యామ్ సుందర్ ,రొండి వెంకటేష్ ,తదితరులు ఉన్నారు....



## ఆపన్నాహస్తం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాన్ని అదుకుందాం...!

**నా భర్తను,మా నాన్నను, కాపాడండి అంటూ భార్య, చిన్నపిల్లల ఆవేదన.**

**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జనవరి - 30 (అక్షరం న్యూస్):**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం లోని నాంపల్లి గ్రామానికి చెందిన నాగరపు ప్రశాంత్ వీరిది నిరుపేద కుటుంబం. ఇతనికి ఇద్దరు చిన్నపిల్లలు. బ్రతుకు దెరువు కోసం కూలిపనికి వెళ్ళే సమయంలో జనవరి 24న ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎడమకాలు విరిగింది. మరియు మోకాలు వరకు కాలుతీసివెయ్యడం జరిగింది. తలకి గాయాలు కావటంవలన తలలో రక్తం గడ్డ కట్టింది. సర్జరీ ఆలస్యం చేస్తే ప్రాణాలకి ప్రమాదం డాక్టర్లు అన్నారు. వైద్యులు దాదాపు 10లక్షల వరకు చికిత్స కొరకు అవసరం అవుతుందని రేనీ హాస్పిటల్ వైద్యులు చెప్పడంతో దిక్కుతోచని స్థితి. ఈ విషయం మై వేములవాడ చారిటబుల్ దృష్టికి రావడంతో ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని ట్రస్టు ద్వారా సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపులలో పోస్టు చేయడం జరుగుతుంది. దాతలు మానవతాదృక్పథంతో స్పందించి తమకు తోచిన విరాళాలు ట్రస్టు 89855 88060 నంబరుకు పంపిస్తే ట్రస్టు నుండి కొంత కలిపి నాగారపు ప్రశాంత్ కుటుంబానికి ఆయన వైద్య ఖర్చులకు అందించి సహకారం అందిద్దాం.

## మిర్చి కొనుగోళ్ళను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్



**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 30/అక్షరం న్యూస్:-**

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మిర్చి యార్డులో మంగళవారం నాడు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మిర్చి కొనుగోళ్లను ప్రారంభించారు.ఈ నేపథ్యంలో మిర్చి బస్తాను కాంటా పై వేసి తూకాన్ని చూశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆసియా ఖండంలోనే పేరుగాంచిందన్నారు. వ్యవసాయ మార్కెట్ కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడితు రైతులను రాజు చేయడమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తమ ధాన్యాన్ని మార్కెట్లోనే అమ్ముకోవాలన్నారు.మార్కెట్కు తమ సరుకులతో వచ్చె రైతుల వద్ద కటింగ్ పేరుతో వ్యాపారస్తులు ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు.నేటి నుంచి రైతులందరూ వ్యవసాయ మార్కెట్లోనే మిర్చిని అమ్ముకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసిసి సభ్యులు దస్రు నాయక్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,ఎంపిటీసి సట్ల వెంకన్న,బండారు వెంకన్న,కాంగ్రెస్ యువజన నాయకుడు తరాల వీరేష్ యాదవ్,పోలెపాక నాగరాజు,అమర్ లింగేశ్వర్, సూపర్వైజర్ రాజేందర్,అల్లం గణేష్,వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు....

## యువత గాంధీ మార్గంలో నడవాలి

**ఇంచార్జి ప్రిన్సిపల్: ప్రభాకర్**

**మైనారిటీ గురుకుల పాఠశాలలో ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 30/అక్ష రం న్యూస్:**

యువత జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ఆలోచనలకు అ నుగుణంగా గాంధీ మార్గంలో ముందుకు సాగాలని మైనారిటీ గురుకుల పాఠశాల ఇ న్చార్జి ప్రిన్సిపల్ ప్రభాకర్ అన్నారు మంగళ వారం పట్టణ కేంద్రంలోని తెలంగాణమైనా రిటీ గురుకుల పాఠశాలలోగాంధీ చిత్రప టానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్య మంలో మహాత్మా గాంధీ పాత్రను చేపట్టిన ఉద్యమాలను ఆయన దేశానికి అందించిన సేవలను విద్యార్థులకువివరించారు.గాంధీ జీ కలలను సాకారం చేయడానికి ప్రతిఒక్క పౌరుడు కృషి చేయాలన్నారు.శాంతిఅహిం సపరమత సహనమనే సిద్ధాంతాలతో బ్రిటి ష్ వారితో పోరాడి దేశానికి స్వాతంత్రం సం పాదించి పెట్టారన్నారు.ఈకార్యక్రమంలో ఉ పాధ్యాయులు లింగం ఖాజా మంజూరు రా మారావు నవీన్ కాశీనాథ్ సంతోష్ సాజిద్ ప్రశాంత్ తదితరులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీ నివాళులర్పించిన టిపిసిసి అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి30/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోజాతిపిత భారత స్వాతంత్ర సాధకుడు మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం అయిజ పట్టణ పాత బస్టాండ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలతో సత్కరించి ఘన నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ గ్రామ స్వరాజ్యాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో స్థాపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ గిత్తల దేవరాజు జిల్లా జనరల్ సెక్రెటరీ సాంబశివుడు ఐజ పట్టణ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి బీసీ సెల్ టౌన్ ఉపాధ్యక్షులు బసవరాజు తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువైద్యశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

**పెద్దమునగాలలో పశువుల వైద్యశాలను ప్రారంభించిన సర్పంచ్ పరికపల్లి శ్రీను**





**ఖమ్మం/ వైరా జనవరి 30 (అక్షరంన్యూస్)**

కొనిజర్ల మండలంలోని పెద్ద మునగాల గ్రామంలో నూతనంగా నిర్మించిన పశువుల వైద్యశాలను గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీను చేతులమీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పశువులకు ఏ అనారోగ్య సమస్య వున్న వైద్యులు అందుబాటులో వుంటారని తెలిపారు. పశువుల పెంపకాన్ని మరింత అభివృద్ధి చెంది లాభదాయకాన్ని అర్జించాలని,పాడి పరిశ్రమను మరింతగా పెంపొందించాలన్నారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొనిజర్ల పశువుల వైద్యులు శ్రీనివాస్ నాయక్, సూపర్వైజర్ చారి, పెద్దమనగాల గోపాల మిత్రాలు రమేష్ , సుధాకర్, అప్పారావు, శ్రీను, చిన్న నరసింహారావు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు...

**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 30/అక్షరం న్యూస్:-**

నవభారత నిర్మాణానికి గాంధీ మహాత్ముడి బోధనలే మార్గదర్శనీయమని మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు.మంగళవారం నాడు గాంధీ వర్ధంతి సందర్భంగా కేసముద్రం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే మురళి నాయక్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీ మహాత్ముని ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు దస్రునాయక్,డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,బండారు వెంకన్న,పోలేపాక నాగరాజు,తరాల వీరేష్,సర్పంచ్ ముదిగిరి సాంబయ్య,అల్లం గణేష్,వసంతరావు, నిరంజన్,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు...



# ఓటర్ జాబితాను వంద శాతం పారదర్శకంగా సిద్ధం చేయాలి...

**బి. బాల మాయా దేవి**

ఖమ్మం/ తల్లాడ జనవరి 30 (అక్షరంన్యూస్)

జిల్లాలో ఓటర్ జాబితాను వంద శాతం పారదర్శకంగా సిద్ధం చేయాలని ఖమ్మం జిల్లా ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు, చీఫ్ రేషనింగ్ అధికారిణి, హైదరాబాద్ బి. బాల మాయాదేవి అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి, ఎస్ఎస్ఆర్-2024 కు సంబంధించి ఓటరు జాబితా రూపకల్పనపై ఆర్వోలు, ఏఆర్వోలతో జిల్లా ఎలక్టోరల్ పరిశీలకులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ, ఎస్ఎస్ఆర్-2024 ప్రక్రియలో ప్రతి అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఫోటో సిమిలర్ ఎంట్రీ, డేమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీ ల విషయమై యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ, సూచించిన కాలపరిమితి తో ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల జిల్లాలో ఓటింగ్ శాతం చాలా బాగా జరిగిందని, మంచి ఓటరు జాబితా రూపొందించి ఎన్నికలు విజయంతంగా చేపట్టిన జిల్లా ఎన్నికల అధికారి, ఎన్నికల అధికారులను ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు అభినందించారు. సమీక్షలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ జిల్లాలో చేపడుతున్న ఎస్ఎస్ఆర్-2024 ప్రక్రియపై పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18-19 సంవత్సరాల వయస్సు వారిపై



ప్రత్యేక దృష్టి పెట్టి ఓటరుగా నమోదులు చేయించినట్లు తెలిపారు. ఓటరు జాబితాలో సుమోటోగా సవరణలు చేశామన్నారు. ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్ ఓటర్ల విషయంలో ఫారం-7 ద్వారా దరఖాస్తులు స్వీకరించామన్నారు. జాబితాపై అభ్యంతరాలు స్వీకరించామని, తనిఖీలు జరుగుచున్నవని ఆయన తెలిపారు. 31 పోలింగ్ కేంద్రాల పేరు మార్పుకు ప్రతిపాదనలు సమర్పించామన్నారు. ఇపీ రేషియో 699 గా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎపిక్ కార్డుల పంపిణీ 10 నవంబర్, 2023 వరకు అప్డేట్ అయిన దరఖాస్తుదారులకు చేపట్టినట్లు, అసెంబ్లీ ఎన్నికల తర్వాత దరఖాస్తుదారులకు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. 100 సంవత్సరాల పైబడి వయస్సు గల ఓటర్ల విషయమై క్షేత్ర తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్ఎస్ఆర్ కార్యాచరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గ స్థాయిలో ప్రతి బుధవారం, జిల్లా స్థాయిలో ప్రతి గురువారం సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు, కళాశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. గత పబ్లికేషన్ నుండి ఈ నెల 6న డ్రాఫ్ట్ పబ్లికేషన్ వరకు 3073 ఓటర్లు చేరగా, 3037 మంది తొలగింపులు చేసినట్లు, డ్రాఫ్ట్ పబ్లికేషన్ ప్రకారం 1216832 మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన అన్నారు. 26782 మంది పిడబ్ల్యుడి, 18588 మంది సీనియర్ సిటిజెన్ ఓటర్లు ఉన్నారన్నారు. ఈ నెల 20, 21 తేదీల్లో చేపట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో 1196 ఫారం-6, 413 ఫారం-7, 2374 ఫారం-8, మొత్తంగా 3983 దరఖాస్తులు వచ్చాయన్నారు. 10 నవంబర్, 2023 నుండి 24 జనవరి, 2024 వరకు 77582 దరఖాస్తులు రాగా, 66258 దరఖాస్తులు పరిష్కరించగా, 11324 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పూర్తి పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, వైరా, మధిర, సత్తుపల్లి మండల తహాశీల్దార్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగసూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ఇలాకలో బీఆర్ఎస్‌కు షాక్


### కాంగ్రెస్ లో చేరిన జడ్పీటీసీ, 8 మంది సర్పంచ్ లు

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-30(అక్షరం న్యూస్)

కాంగ్రెస్ లోకి వలసలు పెరుగుతున్నాయి. బీఆర్ఎస్ లో ఉన్న చాలా మంది నాయకులు%ా% హస్తం కండువా కప్పేసుకుంటున్నారు. ఎన్నికలు వేళ నాయకులు చేజారుతున్న పార్టీ బాధ్యతలు చూస్తున్న ముఖ్య నేతలు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేయటం లేదు ఈ క్రమంలో ఓటర్ల తీరుకు అనుగుణంగానే ఆయా రాజకీయ పార్టీల నేతలు సైతం సొంత గూటిని వీడి కండువాలు మార్చేస్తున్నారు. లోకసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సైతం పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పకడ్బందీగా వ్యూహంతో వలసల కోసం గేట్లు తెరుస్తున్నారు. స్థానిక సంస్థల ప్ర జాప్రతినిధులు మూకుమ్మడిగా బిఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ లోకి వెళ్లడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. భారీ ఎత్తున బిఆర్ఎస్ నేతలు పార్టీ వీడుతున్న మొన్నటి ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే , జిల్లా నాయకులు ఏమాత్రం వారిని అడ్డుకోక పోవడం విస్మయం కలిగిస్తోంది. నిన్నమొన్నటి వరకు కాంగ్రెస్ లోకి ఇతర పార్టీల నేతలను చేర్చుకోబోమని అధినేతలు స్పష్టంగా సంకేతాలు ఇచ్చినప్పటికి లోకసభ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో పార్టీని మరింత బలోపేతం చేసే వ్యూహాంతో బిఆర్ఎస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ లోకి ఆహ్వానిస్తున్నారు.

### కేటీఆర్ ఇలాక ముస్తాబాద్ లో

సిరిసిల్ల నియోజకవర్గం ముస్తాబాద్ మండలం నుండి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి మంత్రి సమక్షంలో భారీగా చేరికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీలో చేరిన ముస్తాబాద్ జడ్పిటీసీ గుండం నర్సయ్య , ముస్తాబాద్ సింగిల్ విండో మాజీ చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి,మాజీ జడ్పిటీసీ యాదగిరి గౌడ్ ,ముస్తాబాద్ ఆలయ కమిటీ చెర్మన్ దేవయ్య ,మాజీ



ఎంపిపి లక్ష్మి కిషన్ రావు ,అవునూరు సర్పంచ్ బద్ధి కళ్యాణి బాను ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు , గన్నెవరి పల్లి సర్పంచ్ రేసు లక్ష్మి,మల్లేశం, మొఘ్లపుర్ సర్పంచ్ దేవేందర్,, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ కనమేని శ్రీనివాస్ రెడ్డి,ఏనుగు వేణు

కర్ణాల అనిల్ నల్ల చారి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్‌బీఆరెస్ జిల్లా మహిళా నాయకురాలు మట్టా రాణి, కుర్ర సావిత్రి, యాదవ సంఘం అధ్యక్షులు ఎల్లాని దేవయ్య.బి ఎం ఎస్ అధ్యక్షుడు తోట ధర్మేందర్,కావటి మహిపాల్ తదితరులు వందల సంఖ్యలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ లో చేరారు

### బీ ఆర్ ఎస్ కు ఎదురు దెబ్బ

కేటీఆర్ ఇలాకలో బీఆర్ఎస్ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జడ్పీటీసీతో సహా 8 గ్రామాల సర్పంచ్ లు మంత్రి పొన్నం సమక్షంలో కాంగ్రెస్ చేరారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇలాక సిరిసిల్లలో బీఆర్ఎస్ కు షాక్ ఇచ్చారు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు. ముస్తాబాద్ మండలంలో జడ్పీటీసీ గుండం నర్సయ్యతో సహా 8 గ్రామాల సర్పంచ్ లు మండల స్థాయి నాయకులు కారు దిగి చెయ్యెత్తి జై కొట్టారు. ముస్తాబాద్ మండలంలో జరిగిన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో జడ్పీటీసీ నర్సయ్యతో సహా 500 మంది కాంగ్రెస్ లో చేరారు. అదే బాటలో నడిచేందుకు సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్స్ 8 మంది సిద్ధమయ్యారు. సిరిసిల్ల నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం... గతంలో ఈ ప్రాంత మంత్రి నియోజకవర్గానికి వస్తే ముందస్తు అరెస్ట్ ల పేరిట నిర్బంధించారని ఆరోపించారు.

### కేసులను ఎత్తివేసేందుకు కృషి చేస్తా

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ప్రశ్నించే వారిని పోలీసులతో అరెస్ట్ చేయించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో స్వేచ్ఛగా సమస్యలు విన్నవించుకునే అవకాశం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కేటీఆర్ ను అడ్డుకున్నారని పెట్టిన కేసులను తొలగించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కేటీఆర్ అసమర్థత వల్లే కాళేశ్వరం ప్రాజెక్టులోని 9వ ప్యాకేజీ పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. ఆ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నేరుగా ఎమ్మెల్యే అయ్యి, కేసీఆర్ పుత్రునిగా మంత్రి అయిన కేటీఆర్ కు మంత్రి పదవి పోగానే జీర్ణించుకోలేకపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ తప్ప దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రజాస్వామ్య బద్ధంగా పాలించే పార్టీ లేదని స్పష్టం చేశారు. గతంలో ప్రజా సమస్యలపై పోరాడేందుకు ఇక్కడికి వచ్చాను...ఇప్పుడు మంత్రిగా సమస్యల పరిష్కారానికి వచ్చానని తెలిపారు. అప్పర్ మానేరు డ్యామ్ అభివృద్ధి పనులపై సీఎంతో హామీ తీసుకున్నామన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

### కాంగ్రెస్ లో చేరిన మేజర్ గ్రామపంచాయతీ శ్రీధర్ పంతులు

రాజన్నసిరిసిల్ల/గంభరావుపేట/జనవరి 30(అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండలం కోల్లమద్ది గ్రామంలో ఈజీఎస్ నిధుల ద్వారా 20 లక్షలతో చేపట్టిన గ్రామపంచాయతీ భవనం ను అలాగే మండల కేంద్రంలో 19 లక్షలతో గ్రామపంచాయతీ దుకాణ సముదాయ భవనమును బిసి సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,గ్రామ సర్పంచులు ఏనుగు కేశవరావు,కటకం శ్రీధర్ పంతులు,కలిసి నూతన భవనాలను ప్రారంభించారు అనంతరం గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు,బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక కాగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు పుష్పగుచ్చం అందించి శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్.ఎంపిటిసి పరుశరాములు.మల్యాల రాజ్ వీర్.పాప గారి రాజు.జోగు సురేష్. శ్రీనివాస్.ఏడబోయిన ప్రభాకర్.గంగి స్వామి.మండలకాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మోటార్ సైకిల్ అధిక స్పీడ్తో ఇద్దరు ప్రాణాలు బలిగొన్న యువకుడు ఎస్సై శ్రీధర్



ఓదెల/పెద్దపల్లి జనవరి 30 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామ సమీపంలో. 29-01-2024 రోజున సుమారు రాత్రి 9 గంటల సమయంలో ముగ్గురు యువకులు ఒకే మోటార్ సైకిల్ పై వెళు తుండగా మోటార్ సైకిల్ అజాగ్రత్తగా అతివేగంగా వెళు ్తండగా ప్రమాదానికి గురైంది ఈ ప్రమాదంలో ఇద్దరు చనిపోయినారు విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పటల్ తరలించారు దాసరి నరసింహారెడ్డి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గోపరపల్లి గ్రామానికి చెందిన దాసరి వంశీకృష్ణ మరియు జీల మహేష్ తన ఫ్రెండు సంజయ్ గ్రామం సుగులాంపల్లి ముగ్గురు కలిసి బైక్ మీద వెల్లారని అధిక స్పీడు వెల్లడం వల్లే ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదంలో. దాసరి వంశీకృష్ణారెడ్డి . జీల మహేష్ చంద్రం జరిగిందని . దాసరి నరసింహారెడ్డి 44 సంవత్సరాలు వృత్తి గోపరపల్లి ఫిర్యాదు మేరకు మోటార్ సైకిల్ ను అజాగ్రత్తగా అతివేగంగా నడిపి ప్రమాదానికి కారణమైనటువంటి పసిడ్ల సంజయ్ సుగ్గంపల్లి గ్రామం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని పొత్కపల్లి ఎస్సై ఎన్. శ్రీధర్ తెలిపినారు

# రాజన్న ఆలయంలో శ్రీ త్యాగరాజ ఆరోధానోత్సవాలు ప్రారంభం..





రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి -30 (అక్షరం న్యూస్):

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సద్గురు శ్రీ త్యాగరాజ స్వామివారి అరాధనోత్సవాలను ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉదయం స్వస్తి పుణ్యహవాచనము నిర్వహించి పట్టణంలో నగర సంకీర్తన చేశారు. ఐదు రోజుల పాటు వైభవంగా ఉత్సవాలను జరిపించెందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కర్ణాటక సంగీతంలో ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ వాగ్దేయకారుడు త్యాగరాజు రచించిన శ్రీ రామ కీర్తనలు ఎంతో గుర్తింపు నిచ్చాయి. కర్ణాటక సంగీతంలో ఎంతో పేరు ప్రతిష్టతలు సంపాదించిన శ్రీ త్యాగరాజస్వామి వారి జన్మదినం రోజుని సంగీత దినంగా, అరాధనోత్సవాలను రాజన్న ఆలయంలో నిర్వహిస్తున్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గత 71 ఏళ్లుగా శ్రీ త్యాగరాజ స్వామివారి అరాధనోత్సములను ప్రతియేటా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ త్యాగరాజ ఉత్సవమూలలో తెలంగాణ రాష్ట్రంతో పాటు వివిధ ప్రాంతాలకి చెందిన సుప్రసిద్ధ కళాకారులచే శాస్త్రీయ, భక్తీ, సంగీత, జంత్రవాద్య, సోలో, హరికథ, నృత్యా, హరికథ, నాటక, ఉపన్యాస, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

# కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో దయాకర్ రెడ్డి కి వినతి పత్రం..



ఖమ్మం/తల్లాడ జనవరి 30 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభిమాన కళాకారులందరూ గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపుమేరకు ఖమ్మం పది నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసిన కళాకారులు కవులు గాయకులు, రచయితలు అందరూ గత ప్రభుత్వం కళాకారులను విభజించి కళాకారులను వంశించి వారికి అనుకూలంగా ఉన్న కొంత మందిని మాత్రమే సారథులు గా తీసుకొని మిగతా వారికి అన్యాయం చేసిన విధానాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కళారూపాలు ప్రదర్శించి ప్రభుత్వం చేపట్టబోయే పథకాలను ప్రజలకు వివరించడంలో తమ ఆటపాట ద్వారా ప్రజానీకానికి తెలియ చేయడానికి సాంస్కృతిక బృందం ఏర్పాటు చేయాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని కలిసి వినతి పత్రం అందించారు .కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగాన్ని స్థానిక ఎస్సార్ కన్వెన్షన్ హాల్లో సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగంలో పనిచేయడానికి కళాకారులు అందరికీ అవకాశం ఉంటుందని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టబోయే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు నంద్యాల నాగేశ్వరరావు, అధ్యక్షులు గుడిపల్లి పుల్లారావు, ప్రధాన కార్యదర్శి అరెంపుల సతీష్, కోశాధికారి పెద్దపాక విజయ్, మహిళ అధ్యక్షురాలు పత్తిపాటి లక్ష్మీకాంతం, సహాయ కార్యదర్శి కాలంగి లలిత, ప్రచార కార్యదర్శి భూక్య రమేష్ ఉపాధ్యక్షులు ఎస్.కె ఫక్రుద్దీన్, చేకూరి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పాగి దీపు గురవయ్య, నరేష్, లక్ష్మణ్, శాంతి, భవాని, శంకర్, తదితర కళాకారులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓట్లు నమోదు చేసుకోవాలి. మాజీ సర్పంచ్ యాదాల లింగయ్య హైమావతి దంపతులు

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 30 /అక్షరం న్యూస్ :/



శాసనమండలికి సంబంధించి నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్ట భద్రుల నియోజకవర్గం నుంచి త్వరలో జరగనున్న ఎన్నికల కోసం పట్టభద్రులు తమ ఓట్లను నమోదు చేసుకోవాల్సిందిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీరాభిమాని కామంచికల్ మాజీ సర్పంచ్ యాదల లింగయ్య హైమావతి దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదైనా డిగ్రీ పూర్తి చేసి మూడు సంవత్సరాలు పూర్తయిన వారందరూ తప్పనిసరిగా ఓట్లు నమోదు చేసుకోవాలని తెలిపారు ఇంత ముందు ఓట్లు వేసిన వారందరూ కూడా మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. వచ్చేనెల ఆరో తేదీ లోపు తమ పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు.

## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ /జనవరి 30/ అక్షరం న్యూస్

తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం తెలిపారు. పర్యటనలో భాగంగా తొలుత ఉదయం పది గంటలకు కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో కూసుమంచి నేలకొండపల్లి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. అనంతరం కూసుమంచి మండలంలోని బురేన్ గుట్ట తండా టూ గోరిలపాడు తండా వరకు రాజుపేట పెరికసింగారం ఆర్ అండ్ బీ రోడ్డు టూ గోరిలపాడు తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్లకు శంఖుస్థాపన చేస్తారన్నారు. అదేవిధంగా కూసుమంచిలో హెరీమియోపతి వైద్యశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన లింగారం తండా గ్రామ పంచాయతీ కార్యాలయం శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ గద్దెను ఆవిష్కరిస్తారని తెలిపారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పొంగులేటి అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

## ఉత్తమ డిఎం.హెచ్.ఓ అవార్డు గ్రహీత డా. శిరీష కు ఘన సన్మానం

• సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.30/ అక్షరం న్యూస్‌బీ తెలంగాణ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య మరియు కుటుంభ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ జాతీయ కార్యక్రమాలను విజయవంతంగ నిర్వహించి భద్రాద్రి జిల్లాను తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రభాగాన నిలిపిన భద్రాద్రి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జేవీఎల్. శిరీష కు ఉత్తమ డిఎం.హెచ్.ఓగా అవార్డును రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా చోంగ్తు, కమిషనర్ కర్ణన్, డి.హెచ్ రవీందర్ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా ను తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రభాగాన నిలిపిన భద్రాద్రి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జేవీఎల్. శిరీష ను మంగళవారం తెలంగాణ ప్రభుత్వ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో టిపి. హెచ్.డీఏ బృందం ప్రతినిధులు డా.బాలాజీ నాయక్ , డా. స్పందన ,డా.చైతన్య ,డా.రాకేష్ ,డా.సాయి కళ్యాణ్ ,డా.శివకుమార్, డా.దినేష్, డా.రేవంత్ ,డా.ప్రియాంక ,డా.మురళీకృష్ణ ,డా.సుకృత మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

• సబర్మతి ఆశ్రమంలో కుష్టు వ్యాధి గ్రస్తులకు సేవలందించిన మహాత్ముడు గాంధీ డిఎం. హెచ్.ఓ :డా.శిరీష



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.30/ అక్షరం న్యూస్‌బీ జాతి పీత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి ని పురస్కరించుకుని భద్రాద్రి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జేవీఎల్. శిరీష మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా శిరీష మాట్లాడుతూ మహాత్మా గాంధీ సబర్మతి ఆశ్రమంలో కుష్టు వ్యాధి గ్రస్తులకు చేసిన సేవలను గుర్తు చేశారు. అదేవిధంగా కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంను విజయవంతం కోసం కార్యాలయసిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి యం హెచ్ ఓ కొత్తగూడెం డాక్టర్.సుకృతా, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్. బాలాజీ, డాక్టర్ చైతన్య, డాక్టర్ స్పందన, డాక్టర్ సుందర్, డిప్యూటీ డిపియంఓలు మోహన్, భద్రు డిప్యూటీ డెమో నాగలక్ష్మి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు .

## ఎస్పీ రోహిత్ రాజ్‌ను సత్కరించిన రెడ్డి సంఘం నాయకులు



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.30/ అక్షరం న్యూస్‌బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ ఎన్.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్‌ను మంగళవారం ఎస్పీ కార్యాలయంలో రెడ్డి సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. గతంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పనిచేసిన కాలంలో చేసిన సేవలను గుర్తిచేసి కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ.ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఎం.డీ, డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కాసాని శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంట కాలువ కబ్జా భూమిని గుర్తించి

# స్వాధీన పరుచుకుంటాం..

**తహశిల్దారు శ్యామ్,ఎంపీఓ విష్ణు**





బెజ్జంకి/సిద్దిపేట,(అక్షరం న్యూస్30) :

–మండల పరిదిలోని తోటపల్లి గ్రామ శివారులో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టిన వెంచర్ నిర్మాణ పనులను పరిశీలించాలని తోటపల్లి గ్రామ వార్డు సభ్యులు నాంపల్లి శంకర్,రైతులు వెంట్రామారావు,వెంకటేశ్వర్రావు,దుగ్గని నారయణ, సంబు శ్రీనివాస్, యాలాల లింగయ్య లు ప్రజావాణిలో ఇచ్చిన ధరఖాస్తు మేరకు మంగళవారం తహశిల్దారు ఎర్రోళ్ల శ్యామ్, ఎంపిఓ విష్ణు లు పరిశీలించి స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బందితో వెంచర్ నిర్మాణ పనులను నిలిపివేశారు. ఈ సందర్భంగా తహసిల్దారు శ్యామ్ మాట్లాడుతూ వెంచర్ నిర్మాణం చేపట్టిన భూమిలో చెరువు కాలువ భూమి ఎంత మేరకు కబ్జా కు గురైందో గుర్తించి స్వాధీన పరుచుకొని తిరిగి కాలువ నిర్మాణం చేపట్టి రైతులకు అప్పజెప్తామని,సర్వేయర్ తో బుధవారం రోజు భూమి కొలతలు చేపట్టి కాలువ భూమిని గుర్తించి స్వాధీన పరుచుకుంటామని తెలిపారు.

## రైతుల శ్రేయస్సే ధ్యేయంగా విధులు నిర్వర్తిస్తా డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



భద్రాద్రి జిల్లా /పాల్వంచ /జనవరి.30/ అక్షరం న్యూస్‌బీ రైతుల శ్రేయస్సే ధ్యేయంగా నిత్యం విధులు నిర్వర్తిస్తానని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ కో ఆపరేటివ్ అధ్యక్షులుగా వున్న కొత్వాల డీసీఎంఎస్ చైర్మన్ గా ఎన్నికవ్వడాన్ని హర్షిస్తూ సొసైటీ పాలకవర్గం ఆయనను ఘనంగా సన్మానించింది. పాల్వంచ లోని సొసైటీ కార్యాలయంలో ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ తోపాటు డైరెక్టర్లు, సిబ్బంది కొత్వాలను పూలమాలలు, బొకేలతో శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా సొసైటీ అధ్యక్షునిగా నిత్యం రైతులకు అందుబాటులో వుంటున్నానన్నారు. పాల్వంచ సొసైటీ ని తెలంగాణ రాష్ట్రంలోనే ద్వితీయ ఉత్తమ సొసైటీ గా తీర్చిదిద్దానన్నారు. ఉత్తమ సొసైటీ అధ్యక్షునిగా ఎన్నికయ్యానన్నారు. తనకు పాల్వంచ సొసైటీ పాలకవర్గం, సిబ్బంది, రైతులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, వారికీ జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ గా ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలోని రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్, డిసిసిబి మేనేజర్ ఏ. స్వప్న, సూపర్ వైజర్ వనమా సురేష్ కుమార్, డైరెక్టర్లు బుడగం రామమోహన్ రావు, కనగాల నారాయణ రావు, చౌగాని పాపారావు, సామా జనార్దన్ రెడ్డి, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి మధు, నిమ్మల సువర్ణ, బర్ల వెంకటరమణ, భూక్యా కిషన్, సీఈఓ జి. లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, లక్ష్మి, శోభారాణి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్పీ లని కలిసిన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కేంద్ర మార్కెటింగ్ సహకార సొసైటీ డీసీఎంఎస్ కు నూతనంగా చైర్మన్ గా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ను, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా డీసీఎంఎస్ ఛైర్మెన్ గా ఎన్నికైనందుకు వారు కొత్వాలను అభినందించారు. మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, బరిపటి ప్రసాద్, బరిపటి శ్రీను, తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ శాఖ లో అవినీతి అక్రమాలపై విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..



వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ జనవరి 30 అక్షరం న్యూస్/

నర్సంపేట వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాసరావు మక్కల కొనుగోలు సందర్భంలో రైతులకు రావలసిన ట్రాన్స్పోర్ట్, హమాలీ, గోనెసంచుల డబ్బులు రైతులకు ఇవ్వకుండా సుమారుగా ఐదు కోట్ల రూపాయల అవినీతి అక్రమాలకు పాల్పడినాడు. కావున ఇట్టి అవినీతి అక్రమాలపై విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టి, రైతులకు రావలసిన డబ్బులు రైతుల ఎకౌంట్లో జమ చేయాలని, అవినీతి అక్రమాలకు పాల్పడిన ఏడిఏ శ్రీనివాసరావును డిస్మిస్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి, జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బొర్ర ఆనంద్, జిల్లా నాయకులు భూమా అశోక్, ఈరెల్లి రామచందర్, పిండి బాలకొమురు, బర్ల గౌరయ్య, ఎలకంటి కుమారస్వామి, శివరాత్రి కుమార్,అజ్మీర శివరాం, అజ్మీర పూల్ సింగ్, గొర్రె మొగిలి, భునగిరి సారయ్య, అందే లక్ష్మీనారాయణ, కాడారి నాగేష్, భాషబోయిన అనిత, తదితరులు పాల్గొన్నారు.




## ఇండో, నేపాల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ రెఫరీ జడ్జిగా అబ్దుల్ మన్నన్...!

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి – 30 (అక్షరం న్యూస్): కరీంనగర్ పట్టణంలో ఫిబ్రవరి 3, 4వ తేదీలలో జరిగే ఇండో, నేపాల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ జరగనున్నాయి. ఈ కరాటే పోటీలలో వేములవాడకు చెందిన సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నన్ రెఫ్రీ జడ్జిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ చైతన్య స్కూల్ శిక్షణ ఇస్తున్న అబ్దుల్ మన్నన్ కు శ్రీ చైతన్య సంస్థల ఏజీఎం ముద్రకోల రాజు శుక్రవారం బోకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుదీష్ కుమారి, డీన్ శేఖర్, ఏఓ సుదీర్, ప్రైమరీ ఇన్చార్జి రజిత, ప్రవళిక, పిపిటి ఇంచార్జ్ మమత, పిఈటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఇంటింటా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 30: త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ స్టేషన్ఘన్పూర్ ఇంచార్జ్ సింగపురం ఇందిరా ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మండలంలోని పతే షాపూర్, ఇబ్రహీంపూర్, గ్రామంలో గడప గడపకు తిరిగి గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఎన్రోల్మెంట్ పై యువతి, యువకులకు అవగాహన కల్పించారు. అనంతరం పట్టభద్రులకు దరఖాస్తు ఫారాలను వారు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, నాయకులు కావటి భాస్కర్, వెంకట్ రెడ్డి,గొట్టం కరుణాకర్ రెడ్డి,షబ్బీర్ మియా, యామంకి శ్రీనివాస్, పోకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గాంధీజీ వర్ధంతి వేడుకలు.



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 30/అక్షరం న్యూస్:

మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అధేశాల మేరకు గోదావరిఖని ప్రధాన చౌరస్తా బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మహత్మ గాంధీ వర్ధంతిని పార్టీ శ్రేణుల నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తోడేటీ శంకర్ గౌడ్,చల్లగురుగుల మెగిళి,నారాయణదాసు మారుతి,పర్లపల్లి రవి,పిల్లి రమేష్,నూతి తిరుపతి,మేతుకు దేవరాజ్,యాసర్ల తిమ్మెతి,మహంకాళీ అంజయ్య,వాసంపెల్లి అనంద్, ముక్కెర రాజేశం,గడ్డం నారాయణ,ప్రశాంత్, బొడ్డు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంసిలో అమరవీరులను స్మరిస్తూ మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు...



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 30/అక్షరం న్యూస్:

భారత స్వాతంత్రోద్యమంలో ప్రాణ త్యాగం చేసిన అమర వీరులను స్మరిస్తూ రామగుండం నగర పాలక సంస్థ ఉద్యోగులు మంగళవారం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అమరవీరుల దినోత్సవ%శీ%, మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. డిప్యూటీ కమీషనర్ త్రియంబకేశ్వర్ రావు,అసిస్టెంట్ కమీషనర్ రాజలింగు,ఆర్ ఐ లు శంకర్ రావు, కరుణాకర్,హెల్త్ అసిస్టెంట్ లు కిరణ్,వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై తహసిల్దార్‌కు ఫిర్యాదు

హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 30 (అక్షరం న్యూస్):



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని బీసీ కాలనీ వాసులు, కాలనీలో నిర్మితమవుతున్న అక్రమ నిర్మాణాలపై మంగళవారం తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ముల్కనూర్ బీసీ కాలనీలో గత కొన్ని రోజులుగా భూ కబ్జాలకు పాల్పడుతూ అక్రమ గృహ నిర్మాణాలు చేపడుతున్నారు. కాగా ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీసీ కాలనీవాసులు తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ఇట్టి నిర్మాణాలను ఆపేందుకు వెళ్లిన కాలనీవాసుల పై సదరు వ్యక్తులు దౌర్జన్యం చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇందులో వార్డు సభ్యురాలు మాడుగుల సరిత, వంగ అభిలాష, కాసగోని లలిత, బైరి మాధవి, మాడుగుల ప్రమీల, మాడుగుల కమల, మాడుగుల స్వరూప తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ లో భారీ చేరికలు



రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/జనవరి 30 (అక్షరం న్యూస్):

గంభీరావుపేట మండలం ముచ్చర్ల ఉప సర్పంచ్ అధ్వర్యంలో గ్రామానికి చెందిన 20 మంది యువకులు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ముచ్చర్లగ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రి పొన్నం కు వినతి పత్రం ఇచ్చినట్లుగా రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గాడిచేర్ల శ్రీనివాస్, ఆవూరి లక్ష్మయ్య, డ్రైవర్ నర్సయ్య, మెతుకు నరసింహులు పెద్ద, మెతుకు నరసింహులు,కావేటి మల్లయ్య,ఎడ్ల రాజయ్య, గుమ్ముల రాజయ్య, గాడిచర్ల పెద్దలింగం,అవునురి రమేష్,వంగ అరుణ్ రెడ్డి,ఓలాద్రి దుర్గారెడ్డి,మాలోతు రాజేష్,బుఖ్య శ్రీరామ్,మాలోతు అంజి,తేజావత్ సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి



కరీంనగర్, తిమ్మాపూర్, జనవరి 30 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవలు చేసిన మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్య నారాయణ. మంగళవారం ఎమ్మెల్యేగా మొదటిసారి మన్నెంపెల్లి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.అనంతరం గ్రామ సర్పంచ్ మేడి అంజయ్య, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పల్లె ప్రగతి, హరిత హారం నర్సరీ, స్మశాన వాటిక, క్రీడా ప్రాంగణ%శీ%, పోచమ్మ గుడి, శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయాల్లో అభివృద్ధి పనులు, పైప్ లైన్ నిర్మాణ%శీ% వంటి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడి అంజయ్య, ఉప-సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, ఎంపీటీసీ పుప్పాల కనకయ్య, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై కొండల్ రావును సన్మానించిన బిజెపి మండల అధ్యక్షులు వెంకటరామారావు...



ఖమ్మం/ తల్లాడ జనవరి 30 (అక్షరంన్యూస్)

తల్లాడ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన బి. కొండలరావును బిజెపి పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సైకి ఆయన పుష్పగుచ్చం అందించి శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాదే కృష్ణారావు, వాడవల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు..

- సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య
- రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే సంఘటనలకు కుటుంబ సభ్యుల మనోవేదన అంతులేనిది..
- అతివేగంతో వాహనాలు నడపడం చాలా ప్రమాదకరం...



ఖమ్మం/తల్లాడ జనవరి 30 (అక్షరంన్యూస్)

18 సంవత్సరాల లోపు పిల్లలు వాహనాలను నడపడం వలన వారి ప్రాణానికి , తోటి ప్రయాణికులు రోడ్డు మీద ప్రయాణం చేసే వారి ప్రాణాలకు ముప్పేనని తెలియజేస్తూ. ఒకవేళ వాహనాలను నడిపినట్లైతే మైనర్లపైన అదేవిధంగా తల్లిదండ్రుల పైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని , సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య హెచ్చరించారు. మంగళవారం రోడ్డు భద్రతా మహోత్సవాలలో ఖమ్మం జిల్లా కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ప్రధాన ఉపాధ్యాయురాలు నివేదిత ఆధ్వర్యంలో రహదారి- భద్రత అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలకు గురి కారణాలను, తద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలను కోల్పోయిన లేదా అంగవైకల్యం చెందిన ఆయా కుటుంబాలలోని కుటుంబ సభ్యుల మనోవేదన అంతులేనిదని తెలియజేశారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టి , వారి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని అదే విధంగా రోడ్డు మీద ప్రయాణించే తోటి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని సూచించారు. ద్విచక్ర వాహనాల మీద ప్రయాణించేవారు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు తప్పకుండా సీట్ బెల్ట్ ను పెట్టుకోని విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ,మద్యం మత్తు, నిద్ర మత్తులో అలసటతో ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపకూడదని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా మానసిక పరిస్థితి తను నడుపుతున్న వాహనంపై నియంత్రణ కోల్పోయి, రోడ్డు ప్రమాదాలకు కారకుడై తనతోపాటు తోటి రోడ్డు దారుల విలువైన ప్రాణాలను బలి తీస్తున్నారని తద్వారా తమ కుటుంబముతో పాటు ఇతరుల కుటుంబ సభ్యులకు తీరని వెదని మిగులుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూల మలుపుల వద్ద వేగం తగ్గించే హార్న్ ఉపయోగించాలని, ఇరుకు వంతెన మీద ఓవర్టేక్ చేయరాదని తెలిపారు. ఓవర్టేక్ చేయునప్పుడు రోడ్డు ఒక వైపు నుండి మరొకవైపుకు దాటునప్పుడు మిగిలిన వాహనాలు వేగాలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండి ప్రమాదాలకు ఏమాత్రం ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అతివేగంతో వాహనాలు నడపడం చాలా ప్రమాదం అన్నారు, ఒక వ్యక్తి ప్రమాదం వలన చనిపోతే ఆ కుటుంబానికే కాకుండా దేశానికి మానవ వనరుల రూపంలో ఎంతో నష్టం జరుగుతుందన్నారు. పాదచార్యులు సైకిల్లు తొక్కేవారు కూడా రోడ్డు ప్రమాదాలకు కారుకులవుతున్నారని, బలవుతున్నారని అందువలన రోడ్డుమీద ప్రయాణించే అప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తదనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులచే రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఎంతో విలువైన సమాచారం అందించినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కలిసి వెంకట పుల్లయ్య ని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా టీటీడీ క్యాలెండర్ ఆవిష్కరణ మరిచిపోలేని అనుభూతి

- జడ్పీ సీఈఓ రమాదేవి..
- నిత్యం శ్రీ వెంకటేశ్వర స్వామి స్మరణ అవకాశం కల్పించిన సమ్మి గౌడ్ కు శుభాశీస్సులు...
- మాజీ ఎంపీపీ వెంకటస్వామి..



మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 30/అక్షరం న్యూస్:-సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా టీటీడీ క్యాలెండర్ ఆవిష్కరణ మరిచిపోలేని అనుభూతినిచ్చిందని జడ్పీ సీఈఓ రమాదేవి పేర్కొన్నారు.సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందిన టిటిడి క్యాలెండర్ ఆవిష్కరణ మంగళవారం అమీనాపురం గ్రామంలోని శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు.జడ్పీ సీఈవో కే.రమాదేవి ముఖ్యఅతిథిగా,ఆలయ నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎంపీపీ పెరంబుదూరు వెంకటస్వామి,ఎంపీడీవో రవీంద్ర రావు,ఏపీఎం రాజీర్,మండల వ్యవసాయ అధికారి బి, వెంకన్న,ఆలయ ధర్మకర్త వద్దిరాజు దేవేందర్,ఆలయ కమిటీ అధ్యక్షులు ఓలం మురళి,ప్రధాన కార్యదర్శి బచ్చు పరమేశ్వర్,కోశాధికారి కొయ్యగూరి యాకూబ్ రెడ్డి,మండలం లోని వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు అతిథులుగా హాజరై వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులతో క్యాలెండర్ ఆవిష్కరణ గావించారు.అంతకుముందు సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందిన క్యాలెండర్ కు సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్, సోదరులతో కలిసి శ్రీవెంకటేశ్వర స్వామికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.భగవంతుడిని 9 విధాల ప్రార్థించవచ్చని,క్యాలెండర్ చూసిన వెంటనే వెంకటేశ్వర స్వామిని చూసి స్మరించేలా చేసిన ఫౌండేషన్ చైర్మన్,సామాజిక సేవాగుణం కలిగిన చిలువేరు సమ్మి గౌడ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ,భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కేసముద్రం మాజీ ఎంపీపీ పెరంబుదూరు వెంకటస్వామి అన్నారు.వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఎంతో కష్టపడి రూపొందించిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం పట్ల జడ్పీ సీఈవో కే రమాదేవి హర్షం వ్యక్తం చేశారు.సుందర దేవాలయంలో భగవత్ దర్శనం తృప్తినిచ్చిందన్నారు. ప్రజలందరికీ ఆధ్యాత్మిక భావం కలిగే ఆలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం అదృష్టం అన్నారు. ఫౌండేషన్ ద్వారా సామాజికపరంగా, ఆధ్యాత్మికపరంగా సమాజ సేవ చేయడం అభినందనీయమన్నారు.కొన్ని పనులు చేయడానికి భగవంతుడు కొందరికే అవకాశం ఇస్తాడని అలాంటి అవకాశం వచ్చిన సమ్మయ్య గౌడ్ సమాజ హితమైన మరెన్నో కార్యక్రమాలు చేస్తూ ప్రజాదరణ పొంది అన్ని విధాల అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కేసముద్రం ఎంపీడీవో మాట్లాడుతూ..భక్తి భావన కలిగే క్షేత్ర ఆలయంలో మూలవిరాట్ దర్శనం వలన మానసిక ఆనందం కలిగిందన్నారు.ఫౌండేషన్ ద్వారా ఎన్ని కార్యక్రమాలు చేపట్టారో క్యాలెండర్ చూస్తే తెలుస్తుందని అన్నారు.ఆధ్యాత్మిక క్యాలెండర్ ప్రతి పేజీని అత్యంత సుందరంగా తీర్చిదిద్దారని,వ్యయ ప్రయాసాలకు లోను కాకుండా ప్రతి ఇంటికి ఒక ఆధ్యాత్మిక భావం పొందించే భాగ్యం కలిగించాడని సమ్మయ్య గౌడ్ ను అభినందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ..ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందిన టీటీడీ క్యాలెండర్ ఆవిష్కరణకు హాజరైన ప్రతి ఒక్కరూ తన కుటుంబ సభ్యులేనని,హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.భగవంతుడికి ప్రతిరూపాలైన అందరి ఆశీస్సులు,సహకారం ఉండడం వల్లనే తోచిన సహాయాన్ని సమాజంలోని తోటి వారికి అందిస్తున్నానని తెలిపారు.భవిష్యత్తులో కూడా మీ అందరి ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు దశ్రు నాయక్,మాజీ జెడ్పిటిసి కదిర సురేందర్, ముదిగిరి సాంబయ్య,బండారు దయాకర్, దామర కొండ ప్రవీణ్,ఎరంశెట్టి అశోక్,సామల నరసయ్య,మోడెం వెంకటేశ్వర్లు,ముత్యాల శివ కుమార్,చిదురాల వసంతరావు,పోలేపాక నాగరాజు,పురం రమేష్,దాసరి ప్రకాష్,మోడెం రవీందర్,రాములు,పెదగోని వెంకటేశ్వర్లు,కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, వివో సంఘాల ప్రతినిధులు,ఏఎన్ఎంలు,ఫీల్డ్ అసిస్టెంట్లు,ఆశా కార్యకర్తలు,మండలంలోని ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## రోడ్డు ప్రమాదం నియంత్రణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి...



### జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

ఖమ్మం /తల్లాడ జనవరి 30 (అక్షరంన్యూస్)

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో రహదారి భద్రత కార్యక్రమాలపై డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు భద్రతకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. గత సమావేశంలో సూచించిన విషయాలపై కార్యాచరణ గురించి చర్చించారు. క్షేత్ర అధికారులకు ఇంటిగ్రేటెడ్ రోడ్ ఆక్సిడెంట్ డాటా బేస్ పై శిక్షణ ఇవ్వాలన్నారు. కూడళ్ల విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. జిల్లాలోని నేషనల్ హైవే పోనూ మిగులు రోడ్ల విస్తరణకు చర్యలు చేపట్టాలన్నారు. క్రొత్తగా చేపట్టిన హైవే ప్రాజెక్టుల వద్ద హెచ్చరిక బోర్డులు, లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. రోడ్ల కిరువైపులా ఆక్రమణల తొలగింపు చేయాలన్నారు. నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, సత్తుపల్లి, మధిర ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఉన్న వైద్యులు, వైద్య సదుపాయాల గురించి పోలీస్, ఇతర శాఖలకు అవగాహన కల్పించి, అత్యవసర సమయాల్లో వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్కూల్, కళాశాల పిల్లలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. సోలార్ బ్లింకర్లు, రోడ్డు భద్రతా సంబంధ పనులు పూర్తి చేయాలన్నారు. బ్లాక్ స్పాట్ ల వద్ద భద్రత పై చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లను ఆక్రమించుకొని, ధాన్యం, మిర్చి తదితర పంటలను ఆరబోసుకుంటున్నారని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కేజ్ వీల్స్ లతో రోడ్లు ధ్వంసం అవుతునట్లు, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించి, కేజ్ వీల్ తో రోడ్లపై తిరిగే వాహనాలను సీజ్ చేయాలన్నారు. జిల్లా రోడ్ సేఫ్టీ కార్యాచరణ అభివృద్ధి చేయాలన్నారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, జంక్షన్ల అభివృద్ధి పై పోలీస్ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో 2023 సంవత్సరంలో 773 ప్రమాదాలు జరగగా, 249 మరణాలు సంభవించాయన్నారు. ప్రమాదం జరగగానే పోలీస్, రవాణా, వైద్య, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, ప్రమాద స్థలికి చేరుకొని, ప్రమాదాలకు కారణాలపై విచారణ చేయాలన్నారు. మలుపుల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. హైవే రహదారుల అభివృద్ధికి నేషనల్ హైవే అధికారులు, ఎసిపిలు జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఇ కె. శ్యామ్ ప్రసాద్, డిసిహెచ్ఓ డా. వెంకటేశ్వర్లు, జిల్లా రవాణాధికారి గౌస్ పాషా, డిపిఓ హరికిషన్, ఏఎస్పీలు గణేష్, బస్వారెడ్డి, టీఎస్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం భవాని ప్రసాద్, నేషనల్ హైవే, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి



తిమ్మాపూర్, జనవరి 30 (..)

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్ర గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ. మంగళవారం ఎమ్మెల్యేగా డా. కవ్వంపల్లి సత్యనారాయణ మొదటిసారి గ్రామానికి వచ్చిన సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికి, భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఎంపీపీ కేతిరెడ్డి వనిత-దేవేందర్ రెడ్డి, సర్పంచ్ దుండ్ర నీలమ్మ-రాజయ్య లతో కలిసి నూతన గ్రామ పంచాయతీ భవనం, వాటర్ ప్లాంట్, క్రీడా మైదానాలు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం వంటి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతిరెడ్డి వనిత-దేవేందర్ రెడ్డి, సర్పంచ్ దుండ్ర నీలమ్మ-రాజయ్య, ఉప-సర్పంచ్ కె. తిరుపతిరెడ్డితోపాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కొణిజర్లలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



ఖమ్మం/వైరా జనవరి 30 (అక్షర న్యూస్)

కొనిజర్ల మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం, సిమెంట్ రోడ్లు శంకుస్థాపన చేసి అనంతరం తిగలబంజర గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ప్రజా అభివృద్ధి కోసం పాటుపడే పార్టీ ఏదైనా వుంది అంటే అది కాంగ్రెస్ పార్టీనే తెలంగాణ ఇచ్చిన పార్టీ తల్లి సోనియాగాధీ కలలు కన్న రాష్ట్రాన్ని ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం మా అందరి లక్ష్యం అని అన్నారు. వైరా నియోజకవర్గం అభివృద్ధి చెయ్యడమే నా లక్ష్యం అని నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి పనిచేసి నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని ఓమ్ము చేయనని అన్నారు. కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు వడ్డే నారాయణ రావు, కొణిజర్ల మండల ఎంపీపీ గోసు మధు, తుమ్మలపల్లి గ్రామం సర్పంచ్ కమతాల రేణుక, కొణిజర్ల సర్పంచ్ సూరంపల్లి రామారావు, ఆత్మ కమిటీ చైర్మెన్ కోసూరి శ్రీను, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, రాంపుడి రోశయ్య, సర్పంచ్ పరికపల్లి శ్రీను, ఎంపీటీసీ అనుమోలు కృష్ణార్జునరావు, సర్పంచ్, షేక్ అబ్జల్ బీ, ఎంపీటీసీ గుండ్ల కోటి, ఇజ్జగని వెంకన్న, కమతం నాగేశ్వరరావు, కొణిజర్ల మండలం అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సర్పంచ్ లకు ఆత్మీయ సన్మానం



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి 30(అక్షరం న్యూస్) ఐదు సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేసుకున్న మండలం లోని సర్పంచులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు రైతు వేదిక హాల్ లో మండలం లోని సర్పంచులు ఎంపిటిసి లకు మీటింగ్ నిర్వహించారు అనంతరం సర్పంచులను ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో ఎంపిపి సుర్ణపాక సరోజన జగ్గారావు వైఎస్ ఎంపిపి ముడిగె వీరభద్ర ఎంపిడివో వి అపర్ణ ఎంపిఓ ఎ సత్యనారాయణ వివిధ గ్రామ పంచాయతీ సర్పంచులు ఎంపిటిసి కార్యదర్శులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థల ఎంపిక



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-30(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలంతెర్లుమద్ది గ్రామంలో ఎంపీటీసీ బైతి దుర్గవ్వ- వారి తనయుడు బైతి నవీన్ ల అర్జి మేరకు 324 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు చేయడానికి 5 నుంచి 8 ఎకరాల స్థలానికి కొలతల యంత్రాలతో సర్వేయర్,ఆర్ ఐ లు వచ్చి అనువైన స్థలాన్ని ఎంపికచేసి వెళ్ళారు త్వరలోనే అధికారికంగా పత్రాలు అందజేస్తామని తెల్పినట్లు ఎంపీటీసీ తెలిపారు. ధాన్యం కొనుగోలు కు స్థలం ఏర్పటుకు శాశ్వత పరిష్కారం తోడ్పడిన ఎంపీటీసీ ని వారి తనయుడు బైతి నవీన్ ను గ్రామస్తులు, రెవెన్యూ అధికారులను అభినందించారు.

## పౌర హక్కుల దినోత్సవ సదస్సు



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 30/అక్షరం న్యూస్:

పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం మండలం,అబాది రామగుండం గ్రామంలో గల శ్రీ సీతా రామస్వామి దేవాలయం ఆవరణలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవ సదస్సు నిర్వహించారు.ఇందులో స్థానిక కార్పొరేటర్ ముదాం శ్రీనివాస్,ముఖ్య అతిధులుగా హాజరైన పెద్దపల్లి జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మెంబర్ భూక్య సాయిరాం నాయక్,స్థానిక అంబేద్కర్ సంఘం సభ్యులు,ఇతర నాయకులు,స్థానిక ప్రజలు,రెవెన్యూ, పోలీస్,సాంఘీక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.ఇందులో ఎస్సీ,ఎస్టి ప్రజలను కులం పేరుతో వివక్ష, దేవాలయాలు,పాఠశాలలు,హొటల్స్ మొదలగు వాటిలో ప్రవేశానికి అందరికీ సమాన ప్రాధాన్యత గురించి చర్చించారు ఎస్సీ ఎస్టీ లకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించడం జరిగింది.

## స్టూడియో 18 న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జనవరి 20(అక్షరం న్యూస్): గంభీరావుపేటమండల కేంద్రంలో స్టూడియో 18 న్యూస్ క్యాలెండర్ ను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్ల ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, గంభీరావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాపగారి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో స్టూడియో 18 న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు వారు మాట్లాడుతూ దేశభక్తుల చిత్రపటాలతో ముద్రించిన క్యాలెండర్ చాలా బాగుందని కొనియాడారు.బొంగు మల్లేశం యాదవ్,నారోజ్ నరేష్ చారి, చెపూరి సంతోష్ చారి,వెంకటేష్,అజ్మీరా భాస్కర్ నాయక్,మహేష్,లు తది తరులు ఉన్నారు...

## వంగర ఆసుపత్రిలో స్పర్శ్ లెప్రసీ పై అవగాహన



భీమదేవరపల్లి జనవరి 30 (నినాదం న్యూస్)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర ఉన్నత శ్రేణి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం జాతీయ కుష్టి నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో స్పర్శ్ లెప్రసీ పై అవగాహన నిర్వహించారు.డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు స్పర్శ్ లెప్రసీ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిచే లెప్రసీ ప్రేయర్ చేయించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రుబీనా, డాక్టర్ రెహమాన్, కే ఎల్ ఎన్ ఎం స్వామి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐఎం నాయకుల చేతుల మీదుగా వి ద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలపంపిణీ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 30/అక్షరం న్యూస్:ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో సాలారే మిల్లత్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ఎ ల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ప రిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదు వుతున్న ఉర్దూ మీడియం విద్యార్థులకు మంగళవారం ఆల్ ఇన్ వన్ పుస్తకాల పం పిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మీర్జా ర హమత్ బేగ్ ఖాద్రి ముఖ్య అతిథిగా హాజరై తన చేతులమీదుగా విద్యార్థులకు అందజే శారు ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాని కి ఎదగాలని సూచించారు పేద విద్యార్థుల ను దృష్టిలో ఉంచుకొని ఎంఐఎంపార్టీతెలం గాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో 10వ తరగ తి చదివే విద్యార్థులకు సులభంగా చదివి అర్థమయ్యే విధంగా తయారు చేయబడిన ఆల్ ఇన్ వన్ పుస్తకాలనుఅందించడంజ రుగుతుందని అన్నారు దీనికి తోడు హైద రాబాద్ నగరంలో పేద విద్యార్థులకు కార్పొ రేట్ స్థాయిలో కేజీ నుండి పీజీ వరకు ఉచి త విద్యను అందించడం జరుగుతుందని తెలిపారుఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎంఐ ఎం పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ కామా రెడ్డి ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు జాఫర్ ఖా న్ మండల విద్యాధికారి ఏవీఎం వెంకటేశం మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మ సూద్ అహ్మద్ హఫీస్ మొహమ్మద్ మహ మూద్ మహమ్మద్ సమాచార హక్కుచట్టం జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇంతియా జ్ ఫరూక్ మొహమ్మద్ షఫీనిజామీ ముహ మ్మద్ అమీర్ కలిముద్దీన్ తదితరులు పాఠ శాలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థు లు తదితరులుపాల్గొన్నారు.

## మల్లన్న ఆరు నెలల ఉండి ఆదాయం 30 లక్షల 77 వేల పైచిలు ఈవో



ఓదెల/ పెద్దపల్లి జనవరి 30

(అక్షరం న్యూస్ ) ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం ఉండి పలు స్వచ్ఛంద సంస్థల మహిళలు దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణలో దేవాదాయ ఇన్స్పెక్టర్ పి సుజాత రెడ్డి ఆలయ ఈవో బి సదయ్య ఆధ్వర్యంలో హుండీలను లెక్కించారు గత ఆరు నెలల క్రితం కంటే రెండు లక్షల 74000 అధికంగా వచ్చాయని అదే విధంగా మొత్తం ఉండి లెక్కింపు 30 లక్షల 77,643 రూపాయలు వచ్చాయని ఈసారి కూడా ఎలాంటి మిశ్రమం వెండి బంగారం రాలేదని ఆలయ ఈవో సదయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు మరియు ధర్మకర్తలు పాల్గొన్నారు

## టిడిపి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 76వ వర్ధంతి వేడుకలు.

### గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు.



గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి జనవరి 30 అక్షరం న్యూస్:

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం పార్టీ ఆఫీసులో మహాత్మా గాంధీ 76వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు.గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే నిమ్మకాయల ఏడుకొండలు హాజరై మాట్లాడుతూ 76 సంవత్సరాలకు ముందు గాంధీ అనేక అహింసా పద్ధతిలో ఉప్పు సత్యాగ్రహం చేపట్టి దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి స్వతంత్రం కావాలని చాటి చెప్పిన మహానుభావుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కే నిమ్మకాయల ఏడుకొండలు, టిఎన్టియుసి నాయకులు సల్ల రవీందర్,టిడిపి శ్రేణులుముదిగంటి దామోదర్ రెడ్డి,కంది చంద్రయ్య,నారెడ్డి స్వరాజ్యం రెడ్డి,తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శిచిట్యాల అశ్విని తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శిబరికెల కళావతితెలుగుదేశం మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాటేటి లక్ష్మితెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలురామగిరి రాజేశ్వరి తెలుగు మహిళ టౌన్ కార్యదర్శిపెగడపల్లి రాజనర్సుకోశాధికారి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్గుండెబోయిన ఓదెలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎర్రం అంకిరెడ్డి,కొండి శ్రీనివాస్,సుందిళ్ల స్వామికొండి కృష్ణతదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ఎస్సై షాకీర్ ను సన్మానించిన నీట్ ఫౌండేషన్ డైరెక్టర్ మురళీమోజేష్...



ఖమ్మం/ తల్లాడ జనవరి 30 (అక్షరం న్యూస్)

కల్లూరు పోలీస్ స్టేషన్ లో పోలీస్ సబ్ ఇన్స్ స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన షేక్. షాకీర్ ను ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్, నీట్ ఫౌండేషన్ చైర్మన్ తాటి మురళి మోజేష్ సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సైకు ఆయన పుష్పగుచ్ఛం అందించి, శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొల్లె పోగు కృష్ణయ్య, వేల్పుల వరదయ్య తదితరులు ఉన్నారు.

## రామలక్షణ పల్లి లో పంచాయతీ పాలక వర్గానికి సన్మానం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-30(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం రామ లక్ష్మణ పల్లి .గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులను గ్రామ సర్పంచ్ ధమ్మ రవీందర్ రెడ్డి శాలువల తో ఘనంగా సన్మానించారు. త్వరలో వారి పదవి కాలం పూర్తవుతున్న సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఇట్టి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ముస్తాబాద్ మండల సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజి రెడ్డి హాజరయ్యారు. వారిని పంచాయతీ పాలక వర్గం శాలువా తో సత్కరించారు అనంతరం సభ్యులు సర్పంచ్ ను శాలువా కప్పి సన్మానించారు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గత ఐదు సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధికి కోసం సహాయ సహకారాలు అందించిన గ్రామ ప్రజలకు,వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలోగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### జిఎంలను కలిసిన నూతన అధికారుల సంఘం కమిటీ సభ్యులు





**రామగిరి (పెద్దపల్లి) జిల్లా జనవరి 30 అక్షరం న్యూస్:** ఆర్జీ-3 ఏ.పి.ఏ ఏరియా లో ఈనెల 28 ఆదివారం రోజున నిర్వహించిన అధికారుల సంఘం ఎన్నికల్లో గెలుపొందిన కమిటీ సభ్యులు మంగళవారం ఆర్. జి-3 జీ.ఎం ఎన్. సుధాకర్ రావు,ఏ.పి.ఏ జీ.ఎం కె. వెంకటేశ్వర్లు లను మర్యాదపూర్వకంగా కలిశారు. అధికారులకు ఉన్న పలు సమస్యలకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆర్జీ-3, ఏ.పి.ఏ అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్. వెంకటరమణ, ఉపాధ్యక్షులు టి.నాగేశ్వర్ రావు, కే. శ్రీకాంత్, కార్యదర్శి జీ.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి పి.రమేష్, కోశాధికారి జీ.శ్రావణ్, సంయుక్త కోశాధికారి పి.మహేందర్ లో ఉన్నారు.

### పంటల నమోదును పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు...



**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక,జనవరి30(అక్షరంన్యూస్):** పినపాక మండలం టీ కొత్తగూడం పంచాయతీ పరిధిలోని వీరాపురం గ్రామంలో పంటల నమోదు ప్రక్రియను మణుగూరు వ్యవసాయ సహాయ అధికారి తాతారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ వారి సర్వే నెంబర్లతో సహా ఆయా పంటలను త్వరగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు కొమరం లక్ష్మణరావు, కేశవ రావ్,రైతులు పాడి దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణా వాణిని బలంగా వినిపించాం

- ఎంపీ నామ నాగేశ్వరరావు...
- విభజన హామీలు అమలు చేయాలి ...
- అఖిల పక్ష సమావేశం లో బీఆర్ఎస్ పార్లమెంటరీ నేత కేశవరావు, లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు



**ఖమ్మం/ తల్లాడ జనవరి 30 (అక్షరంన్యూస్):** ఈ నెల 31వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలో కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ తరపున పార్టీ పార్లమెంటరీ నేత కే. కేశవరావు , లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొని, కేంద్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేయడంతో పాటు తెలంగాణా కు సంబంధించిన పెండింగ్ అంశాలపై గళం విప్పారు.ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ విభజన హామీలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. కేంద్రం వద్ద ఎన్నో పెండింగ్ సమస్యలున్నాయని, వాటిపై ప్రతి లోక్ సభ సమావేశాల్లో ను ప్రస్తావించి, తెలంగాణా వాణిని ఎంతో బలంగా వినిపించామని చెప్పారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పెండింగ్ నిధులు, ప్రాజెక్టులు తదితర అన్ని పెండింగ్ అంశాలపై పెద్ద ఎత్తున పోరాటం చేశామని నామ తెలిపారు. ఈ చివరి సమావేశాల్లో కూడా పెండింగ్ సమస్యలపై తమ గళాన్ని మరింత బలంగా వినిపిస్తామని నామ నాగేశ్వరరావు, కేశవరావు స్పష్టం చేశారు.

### కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్త సమ్మె

- గ్రామీణ భారత్ బంద్‌ని జయప్రదం చేయండి: సిఐటియు



**ఖమ్మం/ తల్లాడ జనవరి 30 (అక్షరంన్యూస్):** మంచి కంటి భవనం ఖమ్మంలో సిఐటియు టూటౌన్ మండల మహాసభ నారపోగు నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో సిఐటియు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్ ,కల్యాణం వెంకటేశ్వరావు పాల్గొనిమాట్లాడుతూ .. .కనీస వేతనం 26 వేల రూపాయల చెల్లించాలని. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని నాలుగు లేబర్ కోడ్స్ ను విద్యుత్ సవరణ బిల్లు 2022 ను రద్దు చేయాలని. ప్రభుత్వ రంగ సంస్థల వాటాలు అమ్మటం ప్రైవేటుపరం చేయటం ఆపాలని. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి ఉపాధి హామీ పథకాన్ని విస్తరించాలని. ధరల పెరుగుదల నరకటాలని ఆహార మరియు నిత్యవసర వస్తువులపై జీఎస్టీలను ఉప సహహరించాలని అట్టడుగు వర్గాల పై అణిచివేతని అరికట్టాలని సామాజిక న్యాయాన్ని కాపాడాలని తదితర డిమాండ్లతో జరిగే సార్వత్రిక సమ్మెను మరియు గ్రామీణ బందును ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని కోరారు. టూ టౌన్ మండల కన్వీనర్ గా నారపోగు నాగేశ్వరావు మరియు 17 మందితో కన్వినింగ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వైవిక్రమ్ , పి.రమ్య జె.ఉపేందర్ జిల్లా నాయకులు బోడపట్ల సుదర్శన్ , నర్రా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి దూత జాతిపిత మహాత్మా గాంధీ

- మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్



**ఖమ్మం/ తల్లాడ జనవరి 30 (అక్షరంన్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.... సత్యం,అహింస అనే ఆదర్శాలను ఆయుధాలుగా చేసుకున్న మహనీయుని జీవితం సందేశం మనందరికి దిక్సూచి అన్నారు. అదేవిధంగా అహింసవాదంతో వలసదాడుల చేరనుండి అఖండ భారతవానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యన్ని అందించి పోరాట మార్గాన్ని చూపిన శాంతి దూత జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరావు,ఐఎన్ టియు సి రాష్ట్ర నాయకులు జలీల్, నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అద్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా ఐఎన్ టియు సి,ఓబిసి , మైనారిటీ, సేవాదళ్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, మిక్కిలినేని మంజుల, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్,గడ్డం వెంకటయ్య, తవిడబోయిన రవి, కృష్ణయ్య, షేక్ అబ్దుల్ రహమాన్, నల్లమోతు రవి, ఏపూరి మల్లిఖార్జునరావు, గాదర్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# తపాలాశాఖ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- కేవలం 399 రూపాయలకే పది లక్షల ప్రమాద భీమా చెక్కు అందజేత



**పెద్దపల్లి టౌన్ జనవరి 30 అక్షరం న్యూస్:** తపాలా శాఖ ద్వారా సరికొత్త భీమా పథకాలు ప్రవేశపెట్టినట్లు వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ పెద్దపల్లి డివిజన్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా గౌరెడ్డి పేట గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం పెద్దపల్లి డివిజన్ తపాలా శాఖ సూపరింటెండెంట్ ప్రభాకర్ ఆధ్వ ర్యంలో భీమా పాలసీలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా శాఖలో ప్రమాద భీమా పాలసీ తీసుకుని గత ఏడాది ప్రమాద వశాత్తు ద్విచక్ర వాహనం ప్రమాదంలో మృతి చెందిన గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన మిట్టపల్లి శంకరమ్మ కుమారుడైన మిట్టపల్లి సంతోష్ కు రూపాయలు పది లక్షల ప్రమాద భీమా పాలసీ చెక్కును పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ప్రభాకర్ అందించారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ, తపాలా శాఖ ద్వారా సేవలందిస్తున్న అనేక భీమా పథకాలపై ప్రజలకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి మండలంలోని వివిధ ప్రాంతాల నుండి హాజరైన తపాలా సిబ్బందికి తపాలా భీమా పాలసీలపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ ద్వారా అందిస్తున్న భీమా పాలసీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత పోస్ట్ మాస్టర్లకు సూచించారు. తపాల శాఖ ద్వారా అందిస్తున్న భీమా పాలసీ పథకాలపై ఒక్కొక్కటిగా సూపరింటెండెంట్ ప్రభాకర్ సమావే శంలో వివరించారు. అనంతరం గౌరెడ్డిపేట గ్రామ సర్పంచి కొమ్ము శ్రీనివాస్ మాట్లాడుతూ, తపాలా శాఖ నేతృత్వంలో ప్రమాద భీమా పాలసీ లు చాలా మంచి ప్రయత్నం అని అతి తక్కువ ప్రీమియం కే అతి ఎక్కువ మొత్తంలో భీమా లభిస్తుంది అని దీపం ఉండగానే ఇల్లు చక్క బెట్టుకోవాలనే నానుడితో ప్రతి ఒక్కరు తపాలా శాఖకు చెందిన భీమా పాలసీలను ప్రజలు వినియోగించుకో వాలని సూచించారు. అనంతరం సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్ లను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ అసిస్టెంట్ సూపరిం టెండెంట్ ఆకుల సునీల్, పెద్దపల్లి పోస్టల్ ఇన్స్పెక్టర్ నరేష్ అరికాల, పెద్దపల్లి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ కొట్టే శ్రీనివాస్, మెయిల్ ఓవర్ సీయర్ బండారి కుమార స్వామి, గౌరెడ్డి పేట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పృధ్వి , మండలంలోని వివిధ గ్రామాల పోస్ట్ మాస్టర్ లు మరియు గౌ రెడ్డి పేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

# హ్యూమన్ రైట్స్ సేవలు అభినందనీయం...

- ప్రతీ పౌరుడూ చట్టాల పట్ల అవగాహన కల్గివుండాలి...
- ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్...



**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 30/అక్షరం న్యూస్:** నేటి సమాజంలో పౌరులందరూ భారత రాజ్యాంగం కల్పించిన పౌరుల హక్కులు మరియు విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు.కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేసముద్రం మండల కేంద్రంలో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి పలు సేవా కార్యక్రమాలు అభినందించదగ్గవన్నారు.అలాగే నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలుగా కాకుండా ఉన్నత చదువులు చదువుకొని చట్టాలు,పౌర హక్కులపై ప్రతి ఒక్కరిని చైతన్య పరచాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,అల్లం నాగేశ్వరరావు,తరాల వీరేష్,మిట్టగడుపుల యాకన్న,నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్,జిల్లా కమిటీ సభ్యులు కొనకటి మహేందర్ రెడ్డి,రైతులు సామ సుధాకర్ రెడ్డి,కళ్లెం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడిన సొమ్మే మనది, అత్యాశకు పోవద్దు..

- సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి..
- యువకులను దిశానిర్దేశం చేసిన తల్లాడ నూతన ఎస్సై కొండలరావు



**ఖమ్మం/ తల్లాడ జనవరి 30 (అక్షరంన్యూస్):** జీవితంలో కష్టపడి శ్రమించి ప్రతిఫలంగా వచ్చిన సొమ్మే మనదని, ఆఫర్ లంటూ సోషల్ మీడియాలో వస్తున్న వాటికి యువత అత్యాశకు పోయి మోసపోవద్దని తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు సూచించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ లో యువతకు సైబర్ నేరాలు పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాట్సప్, ఫేస్ బుక్, ట్విట్టర్ లలో ఆఫర్ లంటూ అనేక మెసేజ్ లు వస్తుంటాయని, వాటిని నమ్మి మోసపోవద్దన్నారు. ఆఫర్లు, ఉచితాలు అంటూ ఏమి ఉండవని, మన అత్యాశను ఆసరా చేసుకుని మోసాలు చేస్తుంటారని తెలిపారు. సెల్ ఫోన్ లో ఓటీపీలు వస్తే వాటికి ఎటువంటి రిప్లైలు ఇవ్వొద్దన్నారు. అదేవిధంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గుట్కా, పాన్ పరాక్, పేకాట, జూదం తదితర వాటికి గురికావద్దన్నారు. ఒకవేళ మెసేజ్ లకు రిప్లై ఇస్తే మన అకౌంట్ లో ఉన్న నగదు ఖాళీ అవుతుందని, వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా స్టేషన్ కు వచ్చి తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై జివియేల్ , పోలీసు అధికారులు వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ, కృష్ణ, పాల్గొన్నారు.

# దివ్యాంగురాలిపై లైంగిక వేధింపులు..!

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 30 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ దివ్యాంగురాలి పై లైంగిక వేధింపుల ఘటన వెలుగు చూసింది. వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నగిరి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, గాంధీనగర్ గ్రామానికి చెందిన మరో వ్యక్తి వేధింపులకు పాల్పడ్డట్లు సమాచారం. సోమవారం దివ్యాంగురాలు లైంగిక వేధింపులపై ముల్కనూర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన కేసు నమోదు చేయకుండా కాలయాపన చేస్తున్నట్లు తెలుస్తోంది. నిందితులు బాధితురాలి ఇంటి వద్దకు వెళ్లి తలుపు తట్టడం, ఫోన్లో అసభ్యకరంగా ప్రవర్తించారు. కాగా ముగ్గురు నిందితులను పోలీస్ స్టేషన్ కి పిలిపించి విచారించినట్లు సమాచారం. బాధితురాలి గ్రామం నుండి కొంత మంది పెద్దమనుషులు కేసును ఉపసంహరించుకోవాలని ఒత్తిడి చేయడంతో దిక్కుతోచని సదరు దివ్యాంగురాలు భయాందోళనకు గురై కేసు ఉపసంహరణకు సిద్ధమయింది. సమసి పోయిందనుకున్న విషయం బయటకు పుట్టడంతో గ్రామ పెద్ద




మనుషులు, పోలీసులు తర్జన భర్జన పడుతున్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా గాంధీజీ వర్ధంతి



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 30/అక్ష రం న్యూస్:** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎ మ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళ వారం జాతిపిత మహాత్మా గాంధీ 76వ వ ర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకు లు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భం గా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమా లవేసి నివాళులు అర్పించారు భారతదేశా నికి స్వేచ్ఛ స్వతంత్రాన్ని ప్రసాదించినమహా నేత గొప్ప నాయకుడని కొనియాడారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చె న్న లక్ష్మణ్ మైనారిటీ నాయకుడు మాజీ జ డ్పీటీసీ గయాజుద్దీన్ బిసి సంఘం అధ్యక్షు డు చింతల శంకర్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు అజహర్ సురేందర్ సోమన్న ఈశ్వర్ గౌడ్ గంగారెడ్డి మాజీ కో ఆప్షన్ మెంబర్ రఫీక్ రమేష్ పాషా అమర్ గౌడ్ మంచిర్యాల వి ద్యాసాగర్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం..

- ఏఎన్ఎం నిరంజనమ్మ



**నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/జనవరి 30(అక్షరం న్యూస్):** కుష్టు వ్యాధిని నిర్మూలించి కుష్టు రహిత సమాజాన్ని సాధిద్దామని ఏఎన్ఎం నిరంజనమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆలేరు గ్రామ ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ప్రాంగణంలో కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య నియమాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం నిరంజన్ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, మహిళా గ్రామ సమాఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాహన యజమానులకు,డ్రైవర్లు కు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన




**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 30 అక్షరం న్యూస్:** భద్రత మాసో త్సవాలలో భాగంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో కార్, లారీ, వ్యాన్ యజమానులకు,డ్రైవర్ల కు ట్రాఫిక్ నియమ నిబంధనల పై అవగాహనా సదస్సు నిర్వహించారు.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ యజమానులకు,డ్రైవర్ల కు పలు సూచనలు చేశారు. భారీ వాహనాలు లారీల వలన ప్రమాదం జరిగితే భారీ స్థాయిలో నష్టం జరిగే అవకాశం ఉంటుంది కావున లారీ డ్రైవర్లు జాగ్రత్తగా నడపాలని సూచించారు. అధిక లోడ్ తో వాహనాలు నడపకూడదని తెలిపారు. మద్యం సేవించి, మొబైల్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. అతి వేగంగా నడపడం వలన వాహనాన్ని అదుపు చేసే అవకాశం తక్కువగా ఉంటుంది. ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది కావున అతి వేగంగా నడపరాదని తెలిపారు. లారీ, కార్ , వ్యాన్ లకు వెనుక, ముందు, పక్కలకు రేడియం స్టికర్స్ అంటిచుకోవలని, వాటిని తరచుగా శుభ్రపరచుకోవలని సూచించారు. వాహనాలను రహదారుల పక్కన నిలపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి కావున రహదారుల పక్కన ఎట్టి పరిస్థితుల్లోనూ నిలుపకూడదని తెలిపారు.డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారికి మాత్రమే వాహనాలను ఇవ్వాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్సు లేని వారికి వాహనం ఇచ్చినట్లయితే యజమాని పై కేసు నమోదు అవుతుందన్నారు.వాహన ఫిట్నెస్ మరియు సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సరియైన సమయానికి క్రమబద్ధీకరించుకోవలని సూచించారు. ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా వాహనం నడపకూడదని తెలిపారు. ఫిట్ నెస్ లేకుండా వాహనాలు నడిపినట్లయితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## స్వాతంత్ర్య సమరయోధులను స్మరిస్తూ
## జిల్లా ఎస్పీ కార్యాలయంలో రెండు నిమిషాల మౌనం

- అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం : ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జనవరి 30/అక్షరం న్యూస్ :** కేంద్ర హెూంశాఖ ఉత్తర్వుల మేరకు జాతీయ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు రెండు నిమిషాల పాటు జిల్లా కార్యాలయం అధికారులు, సిబ్బంది కలిసి మౌనం పాటించారు.ఎస్పీ సూచనల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో సిబ్బంది ఉదయం 11 గంటలకు రెండు నిమిషాల మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అదేవిధంగా గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఏటా జనవరి 30న భారతదేశమంతా ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. అమర వీరులను స్మరించుకోవడం దేశపౌరుల బాధ్యతగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, సీఐ వెంకటేశ్వర్లు, కార్యాలయం ఏవో జయరాజు, ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, రాజువర్మ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సుధాకర్, కృష్ణారావు, ఐటికోర్ సిబ్బంది, డీపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎన్టిపిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ పరిశీలించిన కలెక్టర్

**జ్యోతి నగర్ జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** జ్యోతి నగర్ లో జిల్లా పరిషత్ హై స్కూల్లో జరుగుతున్న జిల్లాస్థాయి జీవశాస్త్ర ఉపాధ్యాయుల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి
పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం హాజరయ్యారు. శిక్షణ కార్యక్రమంలో హాజరై, ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకుంటున్నటువంటి ప్రయోగాల గురించి అడిగి తెలుసుకున్నారు. అప్పుడే నిర్వహిస్తున్న మెదడు నాడీ మండలము వాటి విధులు మెదడు పని చేయు విధానం గురించి మెదడు మెదడులోని భాగాలను వాటి విధులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పెద్దపెల్లి జిల్లా జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం తరపున కలెక్టర్ కి, అధ్యక్షులు అంజన్ కుమార్ మొక్కను అందజేశారు. తెలంగాణ సైన్స్ అకాడమీ టెక్ మహేంద్ర ఫౌండేషన్ సహాయత ట్రస్ట్ మరియు తెలంగాణ జీవశాస్త్ర ఫోరం పెద్దపెల్లి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి జీవశాస్త్ర ఉపాధ్యాయుల ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో పెద్దపెల్లి జిల్లా అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పి ఎం శేఖ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాజు సైన్స్ అకాడమీ ప్రొఫెసర్ గారు



రేవతి మరియు సైన్స్ ఇ%శీ%చార్జ్ అమీర్ అలీ , మాస్టర్ ట్రీనర్ కృష్ణ మోహన మూర్తి తెలంగాణ బయలాజికల్ సైన్స్ ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గూళ్ళ అంజన్ కుమార్ ప్రధాని కార్యదర్శి మూల నరేష్ . జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# సమస్యల పరిష్కారం టిఆర్వికెయస్ తోనే సాధ్యం..

**- రాష్ట్ర స్థాయి సమావేశానికి తరలి వెళ్లిన జిల్లా నేతలు..**

**ఖమ్మం/తల్లాడ జనవరి 30 (అక్షరంన్యూస్):** విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం బిఆర్ఎస్ పార్టీ అనుబంధ తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం(టిఆర్ఎస్ కె వి)తోనే సాధ్యమని,దీనిలో భాగంగా ఇప్పటికే పలు సమస్యలను సంఘ రాష్ట్ర,జిల్లా నాయకుల సహకారం తో అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించామని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ ఉపేందర్, యు.శ్రీనివాస్ తెలిపారు.మంగళ వారం హైదరాబాద్లో జరగనున్న సంఘం రాష్ట్ర స్థాయి సమావేశానికి జిల్లా నుండి నాయకులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో టిఆర్వికెఎస్ కార్మికులకు ప్రతీ సందర్భంలో నూ అండగా నిలుస్తూ వస్తుందన్నారు.ఈ నేపథ్యంలో పలువురు కార్మికుల ప్రమోషన్ల ,ట్రాన్స్ఫర్ ల విషయమై అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు.అదేవిదంగా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ ను చర్చించేందుకు హైదరాబాద్లో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా సంఘం ఆధ్వర్యం లో రూపొందించిన డైరీ ని బిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కేటిఆర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు




కల్వకుంట్ల కవిత ల చేతుల మీదుగా ఆవిష్కరించనున్న ట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు విచ్చేసి న నాయకులు, కార్యకర్తల కు వారు ఈ సందర్భ%శీ%గా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు ఎస్. కె.షరీఫ్ మియా, నాయకులు రమేష్, నాగేశ్వర రావు, తిరుపతి రావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# డిపెండెంట్ ఉద్యోగుల పరిస్థితి ఏంటి..?

**-జూనియర్ అసిస్టెంట్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి...**
**-బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్..**

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జనవరి 30/అక్షరం న్యూస్** :దసింగరేణి లో ఎన్నికల కారణంగా నిలిచిపోయిన కారుణ్య నియామకాలు, ఎక్స్టర్నల్ ఉద్యోగులను వెంటనే డ్యూటీలోకి తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ సింగరేణిలో మెడికల్ బోర్డు ద్వారా ఆన్ ఫిట్ అయిన కార్మికుల స్థానంలో డిపెండెంట్లకు నియామక పత్రాలు ఇవ్వాలని, అదేవిధంగా నియామక పత్రాలు అందజేసి రెండు రోజులు విధులు నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. తెలంగాలో కాంగ్రెస్ అధికాంలోకి వస్తే కొత్త ఉద్యోగాలు వస్తాయనుకుంటే కొత్త ఉద్యోగాలు రాకపోగా ఉద్యోగాలు వచ్చిన వారికి నియామక పత్రాలు ఇవ్వకుండా, సింగరేణి 177 ఎక్స్టర్నల్ ఉద్యోగాల భర్తీకి నియామకం జరిపిన యాజమాన్యం ఉద్యోగాల్లోకి తీసుకోకుండా కాలయాపన చేస్తుందని,ఉద్యోగ నియామకాల్లో ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు మెడికల్ టెస్టులు,ఇంటర్వ్యూలు,కౌన్సిలింగ్ పూర్తి చేసుకోగా వారికి ఆఫీస్ ఆర్డర్లు కూడా ఇచ్చారని వారు జీఎం కార్యాలయాల్లో రిపోర్ట్ కూడా చేశారని ఎన్నికల కోడ్ నెపంతో నియామక పత్రాలు ఇచ్చిన వారిని విధుల్లోకి తీసుకోకుండా ప్రభుత్వం,సింగరేణి యాజమన్యం ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. సింగరేణి ఉద్యోగం రాగానే చాలా మంది చేస్తున్న ఉద్యోగాలకు రాజీనామ చేసి వచ్చారని



ఇప్పుడు వారి పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా మారిందన్నారు. డిసెంబర్ 27 తో ఎన్నికల కోడ్ ముగిసిన ఇంకా విధుల్లోకి ఏందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి డిపెండెంట్ ఉద్యోగులకు, ఎక్స్టర్నల్ ఉద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, అసెంబ్లీ అధ్యక్షుడు చేనిగరపు నిరంజన్ కుమార్, మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, అల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల కోసం మధ్యవర్తులు అవసరం లేదు

# నేరుగా నన్నే కలవండి



**- ఎలకలపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**జ్యోతి నగర్ జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండంనియోజకవర్గంలోని పాలకుర్తి మండల పరిధిలోని ఎలుకలపల్లి గ్రామంలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మంగళవారం పర్యటించారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. లిఎలుకలపల్లి సర్పంచ్ చిట్టబోయిన స్వరూప రాజ్ కుమార్ ఆధ్వర్యంలోలి లిఎల్కలపల్లి గేట్ నుండి సబ్బితం వరకు రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన, వైకుంఠ ధామం, బతుకమ్మ ఘాట్ ల కోసం సిసి రోడ్ల ఏర్పాటు, సోలార్ సిస్టమ్స్, స్వయం సహాయక సంఘం మహిళా బిల్డింగ్, మిని కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తమ గెలుపు కృషి చేసిన ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. ఇక సంక్షేమ పథకాల అమలు పై దృష్టి సారించాలని తెలిపారు. సంక్షేమ పథకాల కోసం ప్రజలు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. అర్హుడైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. దలరులు ఎవరైనా సరే ఊరు కునేది లేదు. ప్రజలను మోసం చేస్తే తప్పకుండా చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.
అంతే కాకుండా ప్రతి ఒక్కరికి ఎలాంటి అవసరం ఉన్నా తనని నేరుగా సంప్రదించాలని సూచించారు. ప్రజలు మధ్యవర్తు లు ఎవరిని నమ్మి మోసవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వివిధ విభాగల అధ్యక్షులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఉద్యోగాలకు 43 మంది యస్.బి.ఐ.టి విద్యార్థుల ఎంపిక..

**ఖమ్మం/తల్లాడ జనవరి 30 (అక్షరంన్యూస్):** ప్రముఖ బహుళజాతి కంపెనీ టెక్ మహేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 43 మంది విద్యార్థులు సర్వీ డెస్క్ టెక్నీషియన్ ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. వీరికి సంవత్సరానికి 3 లక్షల రూపాయల వేతనం లబిస్తుందని వెల్లడించారు. తమ కళాశాల విద్యార్థులు ప్లేస్మెంట్లు సాధించేందుకు ఇన్ఫోసిస్, ఐటిసి అకాడమీ వంటి కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రతి విద్యార్థికి విద్య తో పాటు పలు రంగాలలో తమ కళాశాలలో శిక్షణ ఇస్తునట్లు పేర్కొన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి మాట్లాడుతూ యాజయాన్యం విద్యార్థులపై చూపుతున్న శ్రద్ద వల్ల రికార్డు స్థాయిలో ప్లేస్మెంట్స్ సాధించడం జరుగుతుందని తెలిపారు. ఈ రోజు జరిగిన ప్రాంగణ నియామకానికి మొత్తం 150. మంది విద్యార్థులు హాజరవ్వగా రెండవ దశకు 67 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని తెలిపారు. వీరిలో 43 మంది విద్యార్థులు ఉద్యోగాలకి తుది అర్హత సాధించారని వివరించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇప్పటికే 92 మంది యస్.బి.ఐ.టి విద్యార్థులు వివిధ కంపెనీలలో ప్లేస్మెంట్స్ సాధించారని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్కుమార్ మాట్లాడుతూ టెక్ మహేంద్ర వంటి ప్రఖ్యాతి గాంచిన కంపెనీ యస్.బి.ఐ.టి కళాశాలలో ప్రాంగణ నియామకాలు జరపటం



గర్వకారణం అని, కళాశాల విద్యార్థులందరికి ఉద్యోగాలు కల్పించడమే యాజమాన్యం ద్యేయం అని, ఇదే ఒరవడితో మరిన్ని నియామకాలు త్వరలో చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టెక్ మహేంద్ర ఆర్.యమ్.జి. మేనేజర్ జి. డైలిస్ మార్వింగ్, హెచ్.ఆర్. ఎగ్జిక్యూటివ్ యస్.కె. ఖాసిం, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 1 నుంచి పకడ్బందీగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

**- జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి డి. కల్పన**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -30 అక్షరం న్యూస్:** ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన సంబంధిత అధికారులతో మంగళవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన మాట్లాడుతూ,లి ఇంటర్ ప్రయోగ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 15 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా మూడు విడతలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 32 జనరల్, 16 ఒకేషనల్ ప్రాక్టికల్ కేంద్రాలలో మూడు విడతలుగా ప్రయోగ పరీక్షలు నిర్వహించ బడతాయని, దీనికి అవసరమైన వసతులు, పరికరాలు, సీసీ కెమెరా, తాగునీరు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రయోగ పరీక్షల్లో సైన్స్ విద్యార్థులు 2698, ఒకేషనల్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 1093, రెండవ సంవత్సర విద్యార్థులు 1036 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. మొదటి విడత ప్రయోగ పరీక్షలు ఫిబ్రవరి 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు, రెండో విడత 6వ తేదీ నుండి పదవ తేదీ వరకు, మూడో విడత 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరుగుతాయని అన్నారు. ప్రయోగ పరీక్షల



తర్వాత ఫిబ్రవరి 16వ తేదీన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలు, 17వ తేదీన పాత విద్యార్థులకు నైతికత మానవ విలువల పరీక్ష , ఫిబ్రవరి 19వ తేదీన పర్యావరణ విద్య పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, అలాగే కళాశాల యాజమాన్యాలు హాల్ టికెట్స్ ను తప్పనిసరిగా విద్యార్థులకు అందజేయాలని లేనిచో తగిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, జిల్లా పరీక్షల నిర్వహణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐ.ఎన్. టీ.యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్‌కు పీవీకే 5 గని కార్మికుల ఘన సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జనవరి 30/అక్షరం న్యూస్ :** కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ గా నూతనంగా ఎన్నుకోబడిన ఎండీ రజాక్ ను పీవీకే 5 గని లో ఐ ఎన్ టీ యు సి నాయకులు చిలక రాజయ్య ఆధ్వర్యంలో పూల బొకే,శాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం లో పీవీకే 5 నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, సానుభూతి పరులు, రజాక్ కి కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టీ యు సి భాద్యతలు అప్పజెప్పినందుకు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకితభావం గలవారని కొత్తగూడెం ఏరియా కార్మిక సమస్యల పై అవగాహన కలిగి, ట్రేడ్ యూనియన్ లో ఎంతో అనుభవం వున్న రజాక్ ని ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక చేసిన ఐ ఎన్ టీ యు సి ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కి ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా కార్మికులకు ఏ సమస్య వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరిస్తానని, ఐ ఎన్ టీ యు సి యూనియన్ బలోపేతానికి అందరు కలసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమం లో చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, ఏరియా స్టోర్ పిట్ భాద్యులు నటరాజ్, వల్లాల సాంబమూర్తి, సారయ్య, సబ్బాని సంపత్,రామ్మోహన్ రావు, కొమ్ము సాంబయ్య, ఈ.శ్రీనివాస్,



ఎస్.రామస్వామి, బి.శంకర్, సవీర్, వేణుగోపాల్, రాజకుమార్, నాగరాజ్, డి.రమేష్, సమ్మయ్య, సందీప్, కుమారస్వామి, సామల సందీప్, పాసి, మధుసూదన్, పొన్నాల కృష్ణమూర్తి,శ్రీరాములు మేకల లక్ష్మణ్, రమాకాంత్, చిరంజీవి,గారె రమేష్, గంగరాజు, చిలికి రాజేష్, శంకర్, జాడిప్రసాద్, ఓం ప్రకాష్,చిన్నీ, నాగేశ్వరావు, సన్నీ,తదితరులు పాల్గొన్నారు.

# గని ప్రమాదంలో మరణించిన కార్మికుల వారసులకు సూటబుల్ జాబ్ ఇవ్వాలి




**- అధికారులకొక న్యాయం-కార్మికుల కొక న్యాయమా?**
**- రిటైర్డ్ కార్మికులను వేదిస్తున్న పర్సనల్ డిపార్ట్మెంట్, క్వార్టర్ సెక్షన్లు.**
**- సిపిఆర్ఎంఎస్ ట్రస్ట్ బోర్డు అవుట్ పేషెంట్ చికిత్స కోసం ఏడాదికి బార్య భర్తలిద్దరికి చెరి 25 వేలు ఇవ్వటానికి అంగీకారం.**
**- గుర్తింపు సంఘం నాయకులు.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 30/అక్షరం న్యూస్:** సింగరేణిలో గని ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల వారసులకు సూటబుల్ జాబ్ ఇవ్వాలని,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గుర్తింపు సంఘం కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,బ్రాంచి సహాయ కార్యదర్శి రంగుశ్రీనివాస్ లు పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఏఐటియుసి కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ 2ఏ ఇంక్లయిన్ గనిప్రమాదంలో మైనింగ్ సర్దార్ మాందాడి సమ్మిరెడ్డి మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వారు వ్యక్తం చేశారు.ఉత్పత్తి కె ప్రాదాన్యత నిచ్చి రక్షణ చర్యలు పాటించక పోవడం వల్ల విలువైన ప్రాణాలు బలవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.దీనికి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని వారన్నారు.గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య కృషి వల్ల సమ్మిరెడ్డి కుమారునికి ఫోర్మెన్ ట్రెయినిగా ఉద్యోగం ఇవ్వడానికి అంగీకరించిన సి అండ్ ఎం డి బలరాం నాయక్ కు ధన్యవాదాలు తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వారసులకు సూటబుల్ జాబ్ ఇచ్చే విధంగా కార్పోరేట్ స్థాయి చర్చల్లో ఎఐటియుసి ఒక ఒప్పందం చేయడానికి కృషి చేస్తుందని వారన్నారు.

సింగరేణి లో రిటైర్డ్ కార్మికులకు క్వార్టర్ వెకేషన్ సర్టిఫికెట్ ఇవ్వకుండా నెలల తరబడి జి.ఎం.ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటూ గ్రాట్యుటీ చెల్లించకుండా ఆర్జీ వన్ యాజమాన్యం వేదింపులకు గురిచేస్తుందని వారు ఆరోపించారు. ముఖ్యంగా ఆర్జీ వన్ పర్సనల్ డిపార్ట్మెంట్, క్వార్టర్ సెక్షన్లు తీవ్ర జాప్యం చేస్తున్నాయని వారు విమర్శించారు. ఆర్జీ వన్ యాజమాన్యం ఈ విధానం మానుకోవాలని, పెండింగ్లో ఉన్న ఇలాంటి కేసులను వెంటనే పరిష్కరించాలని, లేకుంటే బాధితులతో కలిసి ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. 20 లక్షల గ్రాట్యుటీ నెలల తరబడి రిటైర్డ్ కార్మికులకు చెల్లించకుండా ఆపే అధికారం ఎవరిచ్చారని వారు ఆర్జీ వన్ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. సొంత ఖర్చులతో కట్టుకున్న షెడ్లతో సహా క్వార్టర్ అప్పగించినప్పటికిని సతాయించడం సరి కాదని వారు పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగులకు సిపిఆర్ఎంఎస్ ట్రస్ట్ బోర్డు ఈ నెల 25 న కోల్ కతా లో జరిగిన సమావేశంలో ఔట్ పేషెంట్ ట్రీట్మెంట్ కోసం భార్య భర్తలిద్దరికి చెరి 25 వేల రూపాయలు చెల్లించుటకు అంగీకారం తెలిపిందని వారు పేర్కొన్నారు. హెల్త్ కార్డు కింద 8లక్షలు కాకుండా అధికారులకు ఇచ్చిన విధంగా 25 లక్షలు ఇన్ పేషెంట్ కింద చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, కన్నం లక్ష్మి నారాయణ, బండారి శ్రీనివాస్, గొడిశల నరేశ్, పడాల, కనకరాజు,బుర్ర భాస్కర్, విక్రం, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటరు నమోదుకు ఫిబ్రవరి 6 చివరి తేదీ

**- తహసిల్దార్ యుగంధర్**



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 30 :** త్వరలో జరుగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలు నేపథ్యంలో ప్రభుత్వం గ్రాడ్యుయేట్ పట్టభద్రులు తమ ఓటు హక్కు ఎన్రోల్ చేసుకోవ డానికి ఫిబ్రవరి 6 చివరి తేదీ అని తహసిల్దార్ పురం యుగంధర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలనుకునే పట్టభద్రులైన యువతి యువకులు తమ ఓటు హక్కును ఆఫ్లైన్ ద్వారా గాని,ఆన్లైన్ ద్వారా గాని నమోదు చేసుకోవాలని అయన కోరారు. ఓటు హక్కు కలిగి ఉన్న పట్టభద్రులు సైతం విధిగా ఎన్రోల్ చేసుకోవాలని అయన తెలిపారు. ఆఫ్లైన్ ద్వారా ఎన్రోల్ చేసుకోవాల నుకున్న యువతి యువకులు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు ఫారాలను అందజేయాలని అయన తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టబద్రులైన యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి

**- పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ సుభాష్**





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 30/అక్షరం న్యూస్:** పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు వేయించాలని పశువైద్యశాల స హాయ సంచాలకులు డాక్టర్ సుభాష్ తెలి పారు.మంగళవారం పశువైద్యశాలలో 17 పెంపుడు కుక్కలకు రేబీస్ టీకాలు వేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెం పుడు జంతువుల యజమానులకు రేబిస్ వ్యాధి లక్షణాల గురించి వ్యాధి నివారణ టీకాలు వేయించాల్సిన ఆవశ్యకత గురిం చి వివరించారు.ప్రతి సంవత్సరం రేబీస్ టీ కాలు తప్పనిసరిగావేయించాలని సూచిం చారు అనంతరం ఎల్లారెడ్డి బాలురఉన్నత పాఠశాల విద్యార్థులకు జంతు సంక్షేమం కో సం ప్రతి పౌరుడు విధిగా పాటించాల్సిన ని బంధనల గురించి వివరించారు మత్తమాల పశువైద్యాధికారి అర్చన మాట్లాడుతూ పెం పుడు జంతువులు వణ్యప్రాణులుకుక్కలు పక్షుల పట్ల కరుణతోవ్యవహరించాలనిజం తు సంక్షేమం గురించి విద్యార్థులకు అవగా హనకల్పించారుఈ కార్యక్రమంలోసిబ్బంది సవిత రమేశ్ కరీంతదితరులుపాల్గొన్నారు.

## నేడు పెంపుడు జంతువులకు రెబిస్ టీకాలు చేయబడును

**- డాక్టర్ కుమారస్వామి**



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 30(అక్షరం న్యూస్) :** ఓదెల మండల పశు వైద్యశాలలో జంతు సంక్షేమ అక్షోత్సవాల భాగంగా నేడు ఓదెల పశు వైద్యశాలలో పెంపుడు జంతువులకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేయబడును కావున ఈ అవకాశాన్ని జంతు పెంపుడు ప్రేమికులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యశాల ప్రధాన వైద్యాధికారి కుమారస్వామి ఓ ప్రకటనలో తెలియజేశారు.

## బిజెపి నాయకుల గావ్ చలో అభియాన్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 30/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి మండల కేంద్రం లో మంగళవారంఎల్లారెడ్డి అసెంబ్లీ కన్వీన ర్ లింగారావు ఆధ్వర్యంలో మండల కేంద్రా నికి చెందిన బిజెపి నాయకులు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావే శంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమం పై చర్చించారు ఫిబ్రవరి 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు చేపట్టబోయే ఈ కార్యక్రమానికి బూత్ స్థాయిలో వివిధ బాధ్యతలు కలిగిన బిజెపి మండల జిల్లా రాష్ట్ర నాయకులు క్షే త్రస్థాయిలో పర్యవేక్షిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు బత్తిని దే వేందర్ మండల అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు సతీష్ అసెంబ్లీ ఫుల్ టై మర్ అశోక్ బీజేవైఎం మండల అధ్యక్షుడు నరేష్ పీకేమండల నాయకులు సాయిలు సత్యం శివ గజానంద్ బాలరాజు తదితరు లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు ఘన సన్మానం



**సుల్తానాబాద్ (పెద్దపల్లి జిల్లా) జనవరి 30, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గడ్డం అనిల్ గౌడ్, తుమ్మ లక్ష్మీనారాయణల పదవీకాలం పూర్తయిన సందర్భంగా పారిశుద్య కార్మికుల కు సన్మానం చేశారు.గ్రామ పంచాయతీ సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయం లో కూడ ధైర్యంగా సేవలందించిన గ్రామపంచాయతీ సిబ్బందిని కొనియాడారు. పారిశుద్ధ కార్మికుల సేవలు మరువలేని తాము భవిష్యత్తులో కూడ వారికి సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ, సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

- గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు



జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 30 : గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమంలో సర్పంచుల పాత్ర కీలకమని ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ అన్నారు.మంగళవారం 2019 ఫిబ్రవరి 1న సర్పంచులు అధికారం చేపట్టి ఈ నెల 31న సర్పంచుల పదవీకాలం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుం టున్న సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీడీఓ మహ్మద్ హాషీమ్,ఎంపిపి మేకల వరలక్ష్మి నరేందర్ అధ్యక్షతన వహించగా వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.ఈ సందర్బంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమపై ఎంతో నమ్మకంతో ఓటు వేసి తమను గెలిపించడం జరిగింది.గ్రామాలను అభివృద్ధి పనులు చేయడంలో అదేవిదంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవిదంగా సేవ చేయడం అదృష్టంగా భావిస్తు న్నామని అన్నారు.అనంతరం గ్రామపంచాయతీ సర్పంచులను శాలువాతో ఘనంగా సన్మానించి, మూమెంటో ను వారికీ అందించారు.కార్యక్రమంలో తహసీల్దార్ పురం యుగేందర్, ఎస్సై చాగర్ల రఘుపతి,ఎంపీవో వెంకటేశ్వర్లు,ఏపీఎం సారయ్య, వెటర్నరీ డాక్టర్ దేవి రెడ్డి అశోక్ రెడ్డి, ఏఈ రాహుల్, ఏవో కాకి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీపతి,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నరేష్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, కో ఆప్షన్ మెంబర్స్ షబ్బీర్ అలీ, సర్పంచులు పోకల శివకుమార్, కొయ్యాడ మల్లేష్, ముప్పిడి శ్రీధర్ గౌడ్, చింత సుశీల స్వామి, మహమ్మద్ హాయత్ అలీ, బిర్రు లక్ష్మి,మాల్ రెడ్డి పద్మ,కేతావత్ పార్వతి, గుడి రాంరెడ్డి, బానోత్ వెంకట్ నాయక్, గొరిగె భాగ్య, ఎంపీటీసీలు రచ్చ సోమనాథ్, పేర్ని ఉషా రవి, అల్లిబిల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరెంపుల గ్రామ సర్పంచ్ శ్రీమతి పద్మా రవికుమార్‌కు ఘన సన్మానం...



**ఖమ్మం/ తల్లాడ జనవరి 30 (అక్షరంన్యూస్):** ఖమ్మం ఈ నెలలో గ్రామసర్పంచ్ ల పదవీకాలం ముగియనుండడం తో ఆరెపుల గ్రామ సర్పంచ్ శ్రీమతి చింతమల్ల పద్మా రవికుమార్ ను గ్రామస్థులు,కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ .. ఇంత కాలంగా గ్రామ అభివృదికి తనకు సహకరించిన వార్డుసభ్యులకు,వివిధ పార్టీల నాయకులకు,కార్యాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బండి.సతీష్,మండల కో.ఆప్షన్ మెంబర్ దావూద్, వివిధ పార్టీల నాయకులు పెరుమాలపల్లి.మోహనరావు,చుంచు.నారాయణ బండి.సత్యదేవ్, చుంచు.జానకిరాములు, తిరుపతిరెడ్డి, మల్లికార్జున్, పప్పుల.రమణ, కృష్ణ,సురేష్,నన్నే సాహెబ్,నాగు,మరియు గ్రామ కార్యదర్శి శివకుమార్,వార్డు సభ్యులు,కార్యాలయ సిబ్బంది,అంగన్వాడీ,ఆశ వర్కర్స్,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ దీపికలు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

## పద్మవిభూషణ్ గ్రహీత చిరంజీవిని సత్కరించిన వాసవి క్లబ్

- తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం



**మంచిర్యాలబ్యూరో,జనవరి30,(అక్షరం న్యూస్):** భారతదేశ రెండవ అత్యున్నత పురస్కారమైన పద్మ విభూషణ్ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవిని అంతర్జాతీయ వాసవి క్లబ్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు.ఆ క్రమంలో చూస్తే..ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి,అంతర్జాతీయ వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ ముక్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆరోజు మెగాస్టార్ చిరంజీవిని కలిసి ఘనంగా సన్మానించారు.ఆ సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించి ఈ సంవత్సరం అంతర్జాతీయ వాసవి క్లబ్ స్థాయిలో జరిగే సేవా కార్యక్రమాలకు సినీ హీరో చిరంజీవి హాజరు కావాలని కోరారు.దాంతో చిరంజీవి సుముకత వ్యక్తం చేశారు.ఆ మెగాస్టార్ చిరంజీవిని సత్కరించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావాది లక్ష్మీనారాయణ,అంతర్జాతీయ వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులు ఆకిరి వెంకటేశ్వర్లు,ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా చెన్నమనేని వికాస్ చే ఓపెన్ జీమ్ ప్రారంభోత్సవం...!

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 30 (అక్షరం న్యూస్):** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రం గ్రామ సర్పంచ్ వరలక్ష్మి మహేందర్ మరియు పాలక వర్గం ఓపెన్ జిమ్ అడుగగా వెంటనే స్పందించిన డాక్టర్ చెన్నమనేని వికాస్ యువత శారీరక దారుఢ్యం మానసిక ఉల్లాసం, ఆరోగ్యం కోసం ఈ ఓపెన్ జీమ్ అందించడం జరుగుతుంది. మేడిపల్లి మండలం కేంద్రం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రైతు వేదిక ఆవరణలో ఓపెన్ జీమ్ ని ముఖ్య అతిథి బిజెపి నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్. ప్రారంభించనున్నారు. అనంతరం మేడిపల్లి మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొననున్నారు. కావున ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి.






# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం





- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:** రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక అమలు చేసి తీరుతుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. వెల్గటూర్ మండల కేంద్రంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం చేసుకున్నందుకు ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని,రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేసి తీరుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి,సర్పంచ్మెరుగు మురళి,ఎంపీపీ లక్ష్మి,జెడ్పీటీసీ సుధారాణి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్,ఉప సర్పంచ్ సందీప్,వార్డ్ సభ్యులు,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రావు,ఉదయ్,నరేష్,ప్రజలు, తదితరులు పాల్గొన్నారుఅనంతరం ప్రభుత్వం నుండి శిక్షణ పూర్తి చేసుకున్న బ్యూటీషన్ కోర్సుకు సంబందించిన సర్టిఫికెట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

# ఆర్కేపిలో మహాత్మాగాంధీ 76వ వర్ధంతి వేడుకలు







ం గాంధీజీకి పూలమాలతో ఘనంగా నివాళులు

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,జనవరి30,(అక్షరం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సూపర్ బజార్ చౌరస్తా ప్రాంతంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసు వద్ద భారత దేశ స్వాతంత్రోద్యమ సమర యోధుడు జాతిపిత బాపూజీ మహాత్మా గాంధీ-76వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆ సందర్భంగా క్యాండిల్స్ వెలిగించి గాంధీ జీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఐఎన్టియుసి సీనియర్ నాయకులు తేజవత్ రాంబాబు,యూత్ పట్టణ అధ్యక్షులు మోకనపల్లి రామకృష్ణ,మైనార్టీ పట్టణ అధ్యక్షులు లాడెన్,నాయకులు పలిగిరి కనకరాజు,గండి కుమార్,ఉప్పులపు సురేష్,గౌడ్,గూడ సత్తయ్య,కూర్మ సుగుణకర్,బైర మల్లేష్,రాం సాయి,కాసం మల్లారెడ్డి,సరేష్,చందు,కిట్టు,నవీన్,సర్వర్,శ్రీనివాస్,మహిళ నాయకురాలు పుష్ప,కమల,సృజన,శారద,సునీత,దీప తదితరులు పాల్గొన్నారు.

**గాంధీజీ వర్ధంతితో విద్యార్థులకు పండ్లు పంపిణీ**

రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడియం ముందు గల మహాత్మా గాంధీ విగ్రహానికి పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.రాజశేఖర్,క్యాతనపల్లి పట్టణ మున్సిపాలిటీ కమిషనర్ జి.వెంకటనారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ..స్వాతంత్ర సమరయోధుడు జాతిపిత మహాత్మా గాంధీ సూచించిన అహింసా మార్గాన్ని అందరూ విడనాడాలని గాంధీజీ సూచించిన మార్గంలో అందరూ తప్పకుండా నడవాలని ప్రసంగించారు.అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఆ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల రుణం తీర్చుకున్న పూర్వ విద్యార్థులు10 లక్షలతో తరగతి గదుల నిర్మాణం





**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ జనవరి- 30 (అక్షరం న్యూస్):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 10 లక్షల రూపాయలతో రెండు తరగతి గదులను నిర్మాణం చేసి వాటిని మంగళవారం సర్పంచ్ కునబోయిన భాగ్యలక్ష్మి బాలరాజు,ఎంపిటిసి ఒగ్గు నర్సయ్య యాదవ్,ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత,ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్నప్పటి అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వవిద్యార్థులు అందరం వివిధ రంగాలలో స్థిరపడ్డామని,చదువు విలువ తెలిసిన వాళ్ళమని,తాము చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకోవాలనే సంకల్పంతో అందరి సహకారంతో డబ్బులు సేకరించి రెండు తరగతి గదులను నిర్మించమని తెలిపారు.దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని,అలాంటి ఉద్దేశ్యంతోనే విద్యార్థులందరూ క్రమశిక్షణతో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే తపనతో తరగతి గదులు నిర్మించమని అన్నారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలో తరగతి గదులు నిర్మించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి...!



- అవోపా వేములవాడ యూనిట్ అధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి.

**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జనవరి - 30 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అవొపా అధ్యక్షుడు వంగల మహేష్. మాట్లాడుతూ మన జాతి ముద్దుబిడ్డ మహాత్మా గాంధీ శాంతియుత ,అహింసా మార్గంలో స్వాతంత్రాన్ని సాధించి దేశానికి వెలుగు తెచ్చారని, అటువంటి మహానుభావుని వర్ధంతి కార్యక్రమాన్ని అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. తెలియజేశారు ఈ కార్యక్రమంలో అవోపా వేములవాడ యూనిట్ అధ్యక్షులు వ%శీ%గళ మహేశ్, గౌరవ అధ్యక్షులు తాటికొండ పవన్ కుమార్, మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ కట్కూరి శ్రీనివాస్, కోశాధికారి ఆమెటి శ్రీనివాస్, సభ్యులు మాడిశెట్టి గణేష్, కట్కం జనార్ధన్, పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు రేణికింది అశోక్, ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస్, అభ్యుదయ సంఘాల బాధ్యులు ఎర్ర శ్రీనివాస్, కొత్త అనిల్ తనుగుల కిషన్, పైడి కృష్ణమోహన్,భాశెట్టి శ్రీనివాస్ ఉప్పలంచ సత్యనారాయణ, వాసవి డివైన్ క్లబ్ బాధ్యులు వంగళ కిరణ్, కొమురవెల్లి సంతోష్, దైత సంపత్, శ్రీకర్,ఎర్రవెల్లి గణేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.



